**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:270 | శుక్రవారం 02-05-2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించిన సీఎం చంద్రబాబు



## అమరావతిలో భూముల విలువ పెరిగింది: సీఎం చంద్రబాబు

»దేశంలో అసంఘటిత కార్మికులే అధికమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

2లో

» ఆత్మకూరు (నారంపేట), నెల్లూరు జిల్లాలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు.

»తొలి దశలో పూర్తిచేసిన 11 ఎంఎస్ఎంఈ పార్కులకు రూ.216 కోట్లు ఖర్చు చేసి ప్రారంభించారు.

»పూర్తయిన ఎంఎస్ఎంఈ పార్కులు ఈ నియోజకవర్గాల్లో ఉన్నాయి:

»అనకాపల్లి,పీలేరు ,రాజానగరం ,బద్వేల్ ,గన్నవరం, పాణ్యం ,డోన్ ,ఆత్మకూరు (నారంపేట),దర్శి, పుట్టపర్తి

ఆత్మకూరు: రాష్ట్రంలో తొలిదశలో పూర్తిచేసిన 11 ఎంఎస్ఎఈ పార్కులను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం నారంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. రూ.216 కోట్లతో ఈ 11 పార్కులను ప్రభుత్వం పూర్తిచేసింది. దీంతో పాటు మరో 39 ఎంఎస్ఎంఈ పార్కులను రూ.376 కోట్లతో అభివృద్ధి చేస్తోంది.
పూర్తయిన పార్కులు అనకాపల్లి, పీలేరు, రాజానగరం, బద్వేల్, గన్నవరం, పాణ్యం, డోన్, ఆత్మకూరు(నారంపేట), దర్శి, పుట్టపర్తి నియోజకవర్గాల్లో ఉన్నాయి. వీటితో పాటు రాంబిల్లిలోని ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌నూ(ఎఫ్ఎఫ్‌సీ) సీఎం ప్రారంభించారు. 2028 నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## పాతపద్ధతిలో విఐపి బ్రేక దర్శనాలు



2లో

## ఆత్మకూరులో పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో సీఎం చంద్రబాబు స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు.



2లో



కర్రెగుట్టలపై జాతీయ జెండాతో జవాను

## కర్రెగుట్టపై జాతీయ జెండా ఎగురవేసిన భద్రతా బలగాలు

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని 'కర్రెగుట్ట'ల్లో చేపట్టిన భారీ ఆపరేషన్ బుధవారం తొమ్మిదో రోజూ కొనసాగింది.

2లో

## ఏపీ, తెలంగాణల్లో అసెంబ్లీ సీట్ల పెంపుపై తీర్పు రిజర్వు చేసిన సుప్రీంకోర్టు



2లో

# కులగణనలో తెలంగాణ రోల్ మోడల్

- మా అనుభవాన్ని ఉపయోగించుకోండి
- మేం అనేక రకాలుగా కసరత్తు చేసి అనుభవం పొందాం
- రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదు
- రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి
- పలు రకాల కమిటీలు వేసి స్పష్టంగా ముందుకు వెళ్లాలి
- ఏడాది కాలపరిమితిలో గణనను పూర్తి చేయాలి
- మీడియా సమావేశంలో కేంద్రానికి సిఎం రేవంత్ సూచనలు



కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం, తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది. గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత అవసరం అని చెప్పారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడింది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరించామని, 95 వేల మంది ఎన్యూమరేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ,

పేజ 2లో

# సంపాదకీయం

## కులలెక్కలతో కొత్త ప్రయాణం గట్టెక్కేనా

ఎత్తులు పైఎత్తులతో అనూహ్య నిర్ణయాలు తీసుకోవటం రాజకీయాల్లో సహజం. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే అర్థం చేసుకోవచ్చు. కానీ భవిష్యత్తు పరిణామాలను దృష్టిలో పెట్టుకుని చూస్తే దీన్ని అత్యంత అసాధారణ నిర్ణయంగా పరిగణించొచ్చు. సందర్భాన్ని బట్టే దేనికైనా సాధారణతనూ అసాధారణతనూ అపాదించవచ్చు. పహల్గాం సంఘటనకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం అసాధారణ రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో కులగణన నిర్ణయం ఏ రకంగానూ ఊహించింది కాదు. హిందూ సమాజ ఏకీకరణకు, హిందూ సంస్కృతిపై ఆధారపడే జాతీయవాదానికి కుల భావాలూ, మమకారాలూ అడ్డంకిగా ఉన్నాయన్నది సంఘ్‌పరివార్ సైద్ధాంతిక అవగాహనగా ఇప్పటివరకూ చలామణి అయింది. అందుకే కాంగ్రెస్ వైపు కులగణనకు సంబంధించి ఎన్ని సవాళ్లు ఎదురైనా బీజేపీ నుంచి గానీ, ఆరెస్సెస్ నుంచి గానీ తమ విధానం ఇదీ అంటూ స్పష్టమైన ప్రకటనలు రాలేదు. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ బీజేపీ వైపునుంచి చాలా వ్యాఖ్యానాలు వచ్చాయి. రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ లోక్‌సభలోనే వ్యతిరేకించారంటూ విమర్శలు కురిపించారు. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరాగాంధీయే తొక్కిపట్టారని ఆరోపణలూ ఎక్కుపెట్టారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా సమయ, సందర్భాలను బట్టి అలాంటి ప్రకటనలు చేయలేదని చెప్పలేం.

విధానాల్లో, సైద్ధాంతిక సూత్రీకరణల్లో పూర్తిగా భిన్న దార్లు తొక్కటం కాంగ్రెస్ చరిత్ర నిండా కనపడుతుంది. ఒకప్పటి విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలచుకుని నాలుగేళ్ల నుంచి పార్టీ కార్యాచరణనంతా దాని చుట్టూనే తిప్పుతోంది. కిందటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా ఆధిక్యతను సాధించకుండా చేయటంలో కాంగ్రెస్ ప్రచారం బాగానే తోడ్పడింది. మోదీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బీజేపీ రద్దుచేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ ప్రచారానికి ఉధృతినీ, ఉరవడినీ తీసుకువచ్చారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశామనీ దాన్ని మోదీ విస్మరించలేరనీ రేవంత్‌రెడ్డి ఒకటికి పదిసార్లు చెప్పారు. ఒకరకంగా ఇప్పుడదే నిజమైంది. అయితే కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రం భవిష్యత్తులో రాజకీయంగా మళ్లీ ఇబ్బంది పెట్టకుండా దాన్ని ఒడుపుగా అందుకుని తనకు ఉపకరించే రీతిలో ప్రయోగించుకోటానికి బీజేపీ సిద్ధమైంది. దీనిలో ఎంతవరకూ సఫలమవుతుందో ఇప్పుడే చెప్పలేం. కానీ కులగణనపై కాంగ్రెస్ అనుకున్న స్థాయిలో రాజకీయంగా మరింత విజృంభించకుండా బీజేపీ పావులు కదిపిందని అర్థం. వ్యూహప్రతివ్యూహాలు ఎలా ఉన్నప్పటికీ కులజనాభాను ఎలా సేకరిస్తారన్న దానిపైనే భవిష్యత్తు ఫలితాలు ఆధారపడి ఉంటాయి. కులంతో పాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే రాజకీయరంగమే చాలా ఒడిదుడుకులకు లోనుకావాల్సి వస్తుంది. కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ డిమాండు చేస్తోంది. అందుకోసం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని గట్టిగా కోరుతోంది. నిజానికి కాంగ్రెసే కాకుండా ప్రాంతీయ పార్టీలు కూడా ఇదే డిమాండును ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి.

ఇందులో భాగంగా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతానికి మించి రిజర్వేషన్లను కల్పిస్తూ చేసిన చట్టాలను ఉన్నత న్యాయస్థానాలు కొట్టివేయటమో, నిలుపుదల చేయటమో చేశాయి. దేశవ్యాప్తంగా కులలెక్కలు అందుబాటులోకి వస్తే ఆ పరిమితి తొలగించాలనే ఒత్తిడి తీవ్రమవుతుంది. ప్రభుత్వ ఉద్యోగాలకూ, ప్రభుత్వ విద్యాసంస్థలకూ ఇది పరిమితం అయితే ఎదురయ్యే సవాళ్లు ఒకరకంగా ఉంటాయి. ప్రైవేటురంగానికి కూడా రిజర్వేషన్లను వర్తింపచేయాలనే డిమాండు ఉధృతమైతే ఉత్పన్నమయ్యే సవాళ్లు భిన్నంగా ఉంటాయి. ఎంతవరకూ రిజర్వేషన్లు ఉండాలన్న విషయంపై రాజకీయంగా ఇప్పటివరకూ ఏకాభిప్రాయం లేదు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లపై అది అసలే లేదు. సమర్థత, పోటీ ఆధారంగా నడిచే స్వేచ్ఛా మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ జోక్యానికి చాలా పరిమితులు ఉంటాయి. ఏ

## అమరావతిలో భూముల విలువ పెరిగింది: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఆత్మకూరు: దేశంలో అసంఘటిత కార్మికులే అధికమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు అసంఘటిత కార్మికులు అనేక కష్టాలు పడ్డారని చెప్పారు. మేడే సందర్భంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో 11 ఎంఎస్‌ఎంఈ పార్కులను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. “ఇసుక ద్వారా ప్రభుత్వానికి రూ.వేలకోట్ల ఆదాయం వస్తుంది. ఆ ఆదాయాన్ని వదులుకుని మరీ.. ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నాం. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం.. నాలా చట్టాన్ని రద్దు చేశాం. కార్మికుల కోసం కర్నూలు, గుంటూరులో వందపడకల ఆస్పత్రులు నిర్మిస్తున్నాం. ఆంధ్ర యువతకు ఉపాధి కల్పించడానికి అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నాం. రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి కొంతభాగం వారికి ఇస్తున్నాం. ఆ రైతులను కోటీశ్వరులుగా మారుస్తున్నాం. ఇప్పుడు రాజధానిలో భూముల విలువ పెరిగింది. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తాం. అభివృద్ధి జరుగుతుంటే సహించలేనివారు ఉన్నారు” అని చంద్రబాబు అన్నారు.

## పాతపద్ధతిలో విఐపి బ్రేక దర్శనాలు

మొదటిపేజీ తరువాయి

తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాల కొత్త షెడ్యూల్ గురువారం నుంచి అమల్లోకి వచ్చింది. గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉదయం 5.30 గంటలకు మొదలై ఉదయం 11 గంటలకు ముగిసేవి. అయితే రాత్రి వేళల్లో కంపార్టుమెంట్లలో వేచి ఉండే భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించాలనే ఉద్దేశంతో గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను ఉదయం 10 గంటలకు మార్చారు. అయినప్పటికీ జనరల్ బ్రేక్ దర్శన భక్తులకు మాత్రం ఉదయం 8 గంటల నుంచి 10 గంటలోపు దర్శనం చేయిస్తున్నారు. ఇక, రెండవ నైవేద్యం గంట.. అంటే ఉదయం 10 గంటల తర్వాత ప్రొటోకాల్, రెఫరల్, శ్రీవాణి, ఉద్యోగులకు దర్శనం చేయిస్తున్నారు. దాదాపు మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ బ్రేక్ దర్శనాలు నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటైన ధర్మకర్తల మండలి తిరిగి బ్రేక్ దర్శనాల్లో పూర్వపు విధానాన్ని అమలుచేయాలని తీర్మానించింది. ఇందులో భాగంగా గురువారం నుంచి తిరిగి పాత పద్ధతిలో బ్రేక్ దర్శనాలను ప్రవేశపెట్టేందుకు టీటీడీ సిద్ధమైంది. ప్రొటోకాల్, రిఫరెల్, జనరల్ బ్రేక్ దర్శనాలను ఉదయం 7.30 గంటల లోపు పూర్తి చేసి తర్వాత వీలైనంత మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించి తిరిగి 10.15 గంటల నుంచి 11.30 గంటలలోపు శ్రీవాణి, టీటీడీ ప్రస్తుత, రి-టైర్డ్ ఉద్యోగులకు దర్శనం కల్పించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇక సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలనూ గురువారం నుంచి రద్దు చేసిన క్రమంలో ఉదయం గంట, మధ్యాహ్నం గంటన్నర అదనంగా సామాన్య భక్తులకు దర్శన సమయం లభించనుంది.

## ఆత్మకూరులో పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఆత్మకూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో సీఎం చంద్రబాబు స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. స్థానిక ఎస్టీ కాలనీలో పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడారు. కుటుంబసభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. తమ సమస్యలను వారు చెప్పుకోగా.. ప్రభుత్వం తరపున అందించాల్సిన సాయంపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

## కులగణనలో తెలంగాణ రోల్ మోడల్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్-రే లాంటిదిగా భావించారు, దీనికి సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము. కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. జనగణనతో పాటు- కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు.

కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ-

ఏర్పాటు- చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ- వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి చేయించాలన్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు- చెప్పారు. మంత్రుల కమిటీ- ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరపున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయని, కులగణన చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయని అన్నారు. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

## కర్రెగుట్టపై జాతీయ జెండా ఎగురవేసిన భద్రతా బలగాలు

మొదటిపేజీ తరువాయి



-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపుర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ‘కర్రెగుట్ట’ల్లో చేపట్టిన భారీ ఆపరేషన్ బుధవారం తొమ్మిదో రోజూ కొనసాగింది. కొత్తపల్లి మొదలుకొని పూజారికాంకేరు, గల్గం, నంబి, నడిపల్లి, రుద్రారం వరకు దాదాపు 100 కి.మీ పొడవున.. 5 వేల అడుగుల ఎత్తులోని శత్రుదుర్భేద్యమైన కర్రెగుట్టలు కేంద్రంగా మావోయిస్టుల కోసం చేపట్టిన ఆపరేషన్‌లో ఇప్పటివరకు రెండు కొండలను భద్రతా బలగాలు తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. కర్రెగుట్టల్లో మావోయిస్టులు స్థావరాలుగా చేసుకొని మకాం వేసిన ‘దోబే’ కొండలపై వైమానిక దళ హెలికాప్టర్ల సాయంతో బలగాలను దించారు. అంతకుముందు ‘నీలం సరాయ్’ కొండను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇక్కడ భారీ గుహలను గుర్తించిన విషయం తెలిసిందే. కర్రెగుట్టల్లో మరో ప్రధానమైన మూడో కొండ వైపు బలగాలు చేరుకునేందుకు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాయి. కర్రెగుట్టలపై జాతీయ జెండాను జవాన్లు రెపరెపలాడించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. కొండల్లో మావోయిస్టులు ఏర్పాటు చేసిన 150కు పైగా ఐఈడీలను భద్రతా బలగాలు ఇప్పటివరకు నిర్వీర్యం చేశాయి.

### జల్లెడ పడుతున్నా జాడేదీ?

తెలంగాణ రాష్ట్రంలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపుర్ జిల్లాలకు మధ్యలో ఉన్న అడవులను భద్రతా బలగాలు జల్లెడ పడుతూనే ఉన్నాయి. మావోయిస్టు పార్టీ పీఎల్‌జీఏ-1 బెటాలియన్ కీలక నేత హిడ్మా, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇన్‌ఛార్జి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ బృందం ఇక్కడ పాగా వేశారనే సమాచారంతో నలువైపుల నుంచి దాదాపు 24 వేల మంది బలగాలతో కూంబింగ్ చేపడుతున్నా.. మావోయిస్టుల జాడ కనిపించలేదు. బలగాల అన్వేషణను ముందస్తుగానే పసిగట్టిన మావోయిస్టు బృందాలు రహస్య స్థావరాలకు చేరుకున్నాయా? కేంద్రం దృష్టిని మరల్చి కర్రెగుట్టలను వీడి మరో ప్రాంతానికి మకాం మార్చాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### శాంతిచర్చలు ఉండవన్న ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి

కర్రెగుట్ట ఆపరేషన్‌ను ప్రస్తావిస్తూ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి ‘అభయ్’ శాంతి చర్చలు జరపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇటీవల విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో శాంతి చర్చలు ఉండబోవంటూ ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయశర్మ ప్రకటన చేశారు. మావోయిస్టులు లొంగిపోవాలని మరోమారు ఆయన విజ్ఞప్తి చేశారు. బస్తర్‌లో హింసాత్మక ఘటనలు జరిగినప్పుడు శాంతి కమిటీలు ఎక్కడున్నాయని, నాయకులు, గ్రామస్థులు చనిపోయినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

# ఉపాధి హామీ పథకం దేశానికి ఒక వరం: డిప్యూటీ సీఎం పవన్

- »“ఉపాధి కూలీలు” కాదు, “ఉపాధి శ్రామికులు” అని పిలవాలన్నారు.
- »మద్యం కుంభకోణం ద్వారా వైకాపా ప్రభుత్వం రూ.3,200 కోట్లు దోచిందని ఆరోపించారు.
- »ఉపాధి శ్రామికులకు:
- »రూ.2 లక్షల జీవిత బీమా (ప్రాణనష్టం)
- »పని ప్రదేశంలో ప్రమాదానికి రూ.50,000 నుంచి రూ.2 లక్షల వరకూ పరిహారం
- »ఎస్‌బీఐతో పంచాయతీరాజ్ శాఖ ఒప్పందం కుదుర్చుకున్నదిగా తెలిపారు.



మంగళగిరి: ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మంగళగిరిలోని సి.కె.కన్వెన్షన్ హాలులో మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులతో పవన్ కల్యాణ్ ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారిందన్నారు. సుమారు 75 లక్షల 23 వేల మంది శ్రామికులు సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలోనే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో రూ.10,669 కోట్లు ఖర్చు చేశామన్నారు. కేవలం వేతనాలకే రూ.6,194 కోట్ల వ్యయం అయిందని వివరించారు. మెటీరియల్ కింద రూ.4,023 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.

“పల్లె పండుగలో భాగంగా ఇప్పటికి రూ.377.37 కోట్లతో 21,564 గోకులాలు పూర్తి చేశాం. దీని వల్ల ప్రతి రైతుకు నెలకు రూ.4,200 అదనపు ఆదాయం వస్తోంది. రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదు. ఉపాధి కూలీలను ఉపాధి శ్రామికులుగా పిలుద్దాం. మిగతా వృత్తుల్లో ఉన్నవారిలాగే ఉపాధి శ్రామికులు కూడా గొప్పవారే. వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల పాల్జేశారు. మద్య నిషేధమంటూ వచ్చి గత ప్రభుత్వం వ్యాపారం చేసింది. మద్యం కుంభకోణానికి పాల్పడి రూ.3,200 కోట్లు కొల్లగొట్టారు. వైకాపా ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణవాయువు అయ్యాయి” అని పవన్ కల్యాణ్ వివరించారు.

రాష్ట్రంలో ఉపాధి హామీ శ్రామికులకు ప్రధానమంత్రి జీవిత బీమా కల్పించినట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షల జీవిత బీమా లభిస్తుందన్నారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగితే వచ్చే పరిహారాన్ని రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచినట్లు చెప్పారు. ఈ మేరకు పవన్ సమక్షంలో ఎస్‌బీఐతో పంచాయతీరాజ్ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. మంగళగిరి: ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మంగళగిరిలోని సి.కె.కన్వెన్షన్ హాలులో మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులతో పవన్ కల్యాణ్ ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారిందన్నారు. సుమారు 75 లక్షల 23 వేల మంది శ్రామికులు సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలోనే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో రూ.10,669 కోట్లు ఖర్చు చేశామన్నారు. కేవలం వేతనాలకే రూ.6,194 కోట్ల వ్యయం అయిందని వివరించారు. మెటీరియల్ కింద రూ.4,023 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. “పల్లె పండుగలో భాగంగా ఇప్పటికి రూ.377.37 కోట్లతో 21,564 గోకులాలు పూర్తి చేశాం. దీని వల్ల ప్రతి రైతుకు నెలకు రూ.4,200 అదనపు ఆదాయం వస్తోంది. రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదు. ఉపాధి కూలీలను ఉపాధి శ్రామికులుగా పిలుద్దాం. మిగతా వృత్తుల్లో ఉన్నవారిలాగే ఉపాధి శ్రామికులు కూడా గొప్పవారే. వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల పాల్జేశారు. మద్య నిషేధమంటూ వచ్చి గత ప్రభుత్వం వ్యాపారం చేసింది. మద్యం కుంభకోణానికి పాల్పడి రూ.3,200 కోట్లు కొల్లగొట్టారు. వైకాపా ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి

# మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం ఉద్యమిద్దాం.

- సిఐటియు ఆధ్వర్యంలో ఉత్సాహవంతంగా సాగిన మేడే ప్రదర్శన, సభ
- వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు




**జనసముద్రం న్యూస్ కుక్కునూరు మే 1 :** కార్మిక హక్కుల కోసం మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం అని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ అన్నారు. గురువారం 139వ మేడే సందర్భంగా కుక్కునూరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో జి,సి,సి హమాలి పాయింట్ నుండి మెయిన్ సెంటర్ మీదగా విద్యుత్ కార్యాలయం,కిష్టారం మీదగా చర్చి హాస్టల్ వద్దకు ప్రదర్శనగా వెళ్లి,భవన నిర్మాణ కార్మికులు,ప్రజా సంఘాలు కార్యాలయం, అంగన్వాడీ, ఆశా,లారీ,యాణిమేటర్లు కేంద్రాలు వద్ద జెండా ఆవిష్కరణలు చేశారు. ప్రజా సంఘాలు కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాని ఎంపిడిఓ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మేడే సందర్భంగా నిర్వహించిన ఆటలు పోటీల్లో గెలుపొందిన వారికి రైల్వే గంజి రాజు బహుమతులు అందజేశారు. అనంతరం చర్చి హాస్టల్ నిర్వహించిన సభలో సాయికిరణ్ మాట్లాడుతూ పెట్టుబడిదారి ప్రపంచానికి పుట్టినిల్లు అయిన అమెరికాలో దాదాపు 139 ఏళ్ళ క్రితమే శ్రమ దోపిడి కార్మికులు ఉద్యమించినారు. తరతరాలు దోపిడిపై తిరుగుబాటు జరిగినప్పుడు చిందిన వెచ్చని నెత్తురు కేతనమై ఎగిసింది. 1886 మే 1 అమెరికాలోని (చికాగో) నగరం కార్మికులు దర్భుర పరిస్థితి అనుభవిస్తున్న రోజులు అవి కార్మికులు రోజుకి 18 నుండి 20 గంటలు పనిచేస్తున్న దోపిడి కాలం అది పారిశ్రామిక విప్లవ ప్రారంభ దినాలలో, శ్రామికులు బానిసలుగా శ్రమించే వారు పాశ్రామిక వేత్తలు అధిక లాభాల కోసం 6,7 ఏళ్ళ పిల్లలతోను, మహిళలతోను, ఫ్యాక్టరీలలోను, గనులలోను పనిచేయించే వారు. కార్మికులు చాకిరి కొలుములలో కుతుకుతలాడిపోయినా పట్టించుకున్న నాదుడే కనిపించలేదు. ఆ దోపిడి నుండి తిరుగుబాటు అగ్గిరాసుకుంది. రోజుకి 8 గంటలు పని విధానం కోసం చికాగో కార్మికులు 1886 మే 1న ఉద్యమించారు. శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఐక్యమైన కార్మిక వర్గం చికాగో నగర విధుల్లో తమ హక్కులు కోసం నినదించింది ఈ పోరాటం, ఉద్యమం పెట్టుబడుదారులకి కాల్పులు జరిపించారు. ఈ కాల్పుల్లో కొంత మంది కార్మికులు పోలీసులు తూటాలకు బలి అయ్యారు. ఆ రోజు జరిగిన పోరాటంలో కార్మికుల యొక్క రక్తంతో తడిసిన ఎర్రజెండ ఏర్పాటు జరిగినది. ఆ రోజే కార్మికవర్గం చైతన్యం వెల్లువిరిసింది. చికాగో నగర వీధులలో ఉత్సాహవంతంగా కార్మికులు కదం తొక్కారు. ఆ రోజే ప్రపంచ కార్మిక దినోత్సవంగా "మేడే" ప్రసిద్ధికెక్కింది. ఏ దేశంలోనైనా సమాజ మార్పుకు చోదక శక్తి కార్మికవర్గమే, మన లాంటి వెనుకబడిన దేశాలలో కార్మికులు మరింత బాధ్యతగా వ్యవహించాల్సి ఉంటుంది. మెరుగైన సమాజం కోసం కార్మికవర్గం దీక్ష పూనాలి. ఆ మహత్తర సంకల్పంతోనే ముందుకు సాగాలని అన్నారు. ఈ మేడే కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు,సీపీఎం మండల కార్యదర్శి భయ్యాన శ్రీను,సిఐటియు మండల కోశాధికారి బాడీస సుజాత ఉపాధ్యక్షులు షేక్ వలి పాషా, సహాయ కార్యదర్శులు మెడవరపు రమాదేవి, తిరోజుల సురేష్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శి శ్యామల లక్ష్మణ్ రావు,పట్ల లక్ష్మయ్య నాయకులు షేక్ సలీమ్ పాషా, పరిటాల సతీష్,మహమ్మద్ వలిపాషా,అన్నపూర్ణ, శ్రావణి,రమణ,ఈశ్వరమ్మ,కడారీ తిరపతయ్య, కారం రమేష్,డివైఎఫ్ఐ నాయకులు పులదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిద్దెపోగు కుటుంబాన్ని పరామర్శించిన పిన్నెల్లి.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 1.** మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం కారంపూడి పట్టణంలో మిద్దెపోగు పున్నయ్య కుమారుడు మిద్దెపోగు మహేష్ అనారోగ్యంతో మరణించగా, వారి పార్థివ దేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు.

## కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.ప్రభుత్వ చీఫ్ విప్ జీవి




**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 1.** కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద టి ఎన్ టి యు సి కార్యాలయంలో గురువారం ఉదయం జరిగిన మేడే వేడుకల్లో చీఫ్ విప్ జీవి పాల్గొన్నారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు , జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ , కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన ఒంటిమిట్ట ఎంపీపీ నల్గొండ లక్ష్మీదేవి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ,మే 1:** ఒకటవ తారీఖు ఉదయం 7 గంటలకు పెన్షన్ లబ్ధిదారు లకు ఎన్టీఆర్ భరోసా లభిస్తుందని మండల టిడిపి ఎంపీపీ నల్గొండ లక్ష్మీదేవి అన్నారు. గురువారం నెల నెల ఒకటవ తారీఖున మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నల్గొండ వెంకటసుబ్బారెడ్డి , ఖాదర్ భాషా, మరియు సచివాలయ సిబ్బంది,ముఖ్య నాయకులు యువ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది.

## చింతరాజుపల్లి జాతరలో టిడిపి నాయకులతో హల్ చల్ చేసిన మాజీ ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి



**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్ ,మే 1:** ఒంటిమిట్ట మండలం చింత రాజు పల్లి పంచాయితీ పట్ర పల్లె లో జరిగిన గంగ జాతరలో రాజంపేట మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మండల టిడిపి నాయకులు అందరిని పేరుపేరునా పలకరించి కరచాలనం చేయడం విశేషంగా ఆకట్టుకుంది. మండల టిడిపి సీనియర్ నాయకుడు చింతరాజపల్లి సర్పంచ్ కుమారుడైన బొడ్డె పెద్ద వెంకటరమణ ఆహ్వానం మేరకు జాతరకు పలువురు మండల టిడిపి నాయకులు హాజరు కావడం జరిగింది .ఈ సందర్భంగా గతంలో తనకు టిడిపి నాయకులతో ఉన్న సత్సంబంధాల తో మాజీ ఎమ్మెల్యే మేడా నేడు జరిగిన జాతర కు వచ్చిన ప్రతి నాయకుడిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరించడం ముఖ్యంగా మండల టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమ్మ రా వెంకట నరసయ్య తో ఆప్యాయంగా కరచాలనం చేసి యోగ క్షేమాలను అడగడం విశేషంగా ఆకట్టుకుంది. అలాగే ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు రాసాల నరసింహనాయుడు మామిళ్ళ ఈశ్వరయ్య, పామూరు సుబ్రహ్మణ్యం బివి రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బిలి రాయుడు కాంట్రాక్టర్ ఎస్వీ రమణ పత్తి సుబ్బరాయుడు ఐవారయ్య చిన్న కొత్తపల్లి దేశం నాయకులు కట్టా సుబ్బరాయుడు పల్కూరి భాస్కర్, గంగుల చెరువు చైర్మన కట్టా వెంకటరమణ, గంగ పేరూరు కృష్ణారెడ్డి, మామిడి రామకృష్ణయ్య, బిల్లా లక్ష్మి నరసయ్య ,మాధవరం కన్నా, బీసీ నాయకుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గంగ పేరూరు ,రాజు గుడి పల్లె, ఎంపిటిసిల ప్రతినిధులు నల్లగొండ సుబ్బారెడ్డి పిడుగు సుబ్బారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కాగా టిడిపిలో ఎప్పుడు చేరుతారు అంటూ ఓ నాయకుడు ప్రశ్నించగా సమాధానం దాటవేసి నవ్వుతూ మేడ మల్లికార్జున్ రెడ్డి వెళ్లడం విశేషం. మేడా వర్గముగా చెబుతున్నా పలువురు నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాము కూటమి నేతలతో కలిసి...రైల్వే గేట్లపై ప్లే ఓవర్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీ



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మే.01.** వచ్చే మార్చికల్లా గుడివాడలో ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితమిస్తాం:ఎంపీ వల్లభనేని బాలసౌరి ఎమ్మెల్యే రాము కూటమి నేతలతో కలిసి...రైల్వే గేట్లపై ప్లే ఓవర్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీ చిరకాల సమస్యను పరిష్కరిస్తున్న ఎంపీకు... గుడివాడ ప్రజల తరపున ధన్యవాదాలు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడకు కీలకమైన రైల్వే గేట్లపై ప్లే ఓవర్ నిర్మాణ పనులు వచ్చే ఏడాది మార్చి కల్లా పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి తెలిపారు. గుడివాడ పట్టణంలో రైల్వే గేట్లపై నిర్మితమవుతున్న ఫ్లేవర్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలతో కలిసి ఎంపీ బాలసౌరి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా నేషనల్ హైవే అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. ప్లే ఓవర్ నిర్మాణ పనులకు సమస్యలు ఎదురైతే, తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఎంపీ సూచించారు. నిర్మాణ పనుల్లో అలసత్వం వస్తే సహించేది లేదని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎంపీ వల్లభనేని బాలసౌరి మీడియాతో మాట్లాడారు.... సంతృప్తికరంగ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 60% పైగా నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. గుడివాడలోని రెండు రైల్వే గేట్లపై ఫ్లై ఓవర్ నిర్మాణం చాలా ముఖ్యమైనదని..... రోజుకు వందసార్లకు పైగా గేట్లు పడడంతో ప్రజలు పడే ఇబ్బందులు తనకు తెలుసని ఎంపీ అన్నారు.ప్రజల సమస్యలను పార్లమెంట్లో ప్రస్తావించి... కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి దృష్టికి ప్రజల ఇబ్బందులు తీసుకెళ్లి సాధించిన 330 కోట్ల కేంద్ర నిధులతో భూ సేకరణతో సహా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఒకటి రెండు చోట్ల అడ్డంకిగా ఉన్న భూ సేకరణ సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ప్రధానంగా రైల్వే గేట్ల వద్ద నిర్మాణాలకు అనుమతుల మంజూరు కూడా త్వరలో పూర్తి కావస్తుందన్నారు. రానున్న పది మాసాలలోపు నిర్మాణ పనులు పూర్తి అవుతాయని, అనంతరం అండర్ పాస్ పనులు కూడా త్వరగతిన మొదలుపెడతామని ప్రజలకు ఎంపీ బాలసౌరి భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... గుడివాడ ప్రజల చిరకాల సమస్యలను పరిష్కరించిన ఎంపీ బాలశౌరికు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎంపీ, నిర్మాణ పనులకు ఎదురవుతున్న అడ్డంకులను పరిష్కరించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. నేడు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు సంతృప్తిగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, నేషనల్ హైవే ఏఈ శరత్,ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు,కన్సల్టెన్సీ ఇంజనీర్ నిరంజన్ గుడివాడ పట్టణంలోని కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం




- టిడిపి నాయకులు మౌర్య రెడ్డి

**రాయచోటి, జన సముద్రం న్యూస్ మే 1:-** రాయచోటి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని టిడిపి నాయకులు మౌర్యరెడ్డి పేర్కొన్నారు. గురువారం మే డే సందర్భంగా రాయచోటి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులతో టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మౌర్య రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో రాయచోటి మునిసిపాలిటీ అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మరమ్మతులకు గురైన చెత్త రిక్షాలను వెంటనే రిపేరు చేస్తామని కార్మికులకు తెలిపారు. రాబోయే రోజులలో కార్మికులందరూ సమన్వయంతో పనిచేసి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మే డే సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో టిడిపి నాయకులు మౌర్య రెడ్డి కార్మికులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ మే 1** రామాపురం మండలం హసనాపురం గ్రామం వడ్డేపల్లె కు చెందిన సదిపిరాళ్ల విశ్వనాథ రెడ్డి దశ దిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి. ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి,నాగార్జున, నాగబసిరెడ్డి , రామాంజులు, చంద్ర, చిన్న రామ్ బసిరెడ్డితదితరులు పాల్గొన్నారు.

## నామకరణం వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే1** లక్కిరెడ్డిపల్లె లో జరిగిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షాజహాన్ మనుమరాలి నామకరణం వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, నాయకులు సయ్యద్ అమీర్,బిసి నాయకుడు విజయ్ భాస్కర్,ఉప సర్పంచ్ రాజారెడ్డి,సంజీవ రెడ్డి, చాన్ బాష, జాకీర్,గోరా, శారుల్లా,అంపాబత్తిన రమేష్,షారూఖ్, నాసీర్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి .



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 1.** ఇంటింటి పింఛన్ల పంపిణీలో భాగంగా గురువారం బొల్లాపల్లి మండలం పేరూరు పాడు గ్రామంలో చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ. 4 వేలు పెంచి ప్రతినెల ఉదయం 6 గంటల నుండి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వ నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

- 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం
- మేడే ఉత్సవాల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.01)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్:–కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని,ఈనెల 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.గురువారం రోజున బీబీనగర్,కొండమడుగు,జమీలాపేట గ్రామాలలో వివిధ యూనియన్ల జెండాలు,పార్టీ జెండాలను 139 వ మేడే ఉత్సవాలను పురస్కరించుకుని ఎగురవేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు శీఘ్రగతిన ప్రయత్నాలు చేస్తుందని అన్నారు.పని గంటల పెంపుతో పాటు ఇప్పటివరకు చట్ట ప్రకారం పొందుతున్న సౌకర్యాల నుండి



కార్మికులను దూరం చేయనున్నదని అన్నారు.నూతన వ్యవసాయ చట్టాలను వెనక్కు తీసుకుంటున్నట్టే తీసుకుని తిరిగి వాటిని అమలు చేసేందుకు గట్టిగా పూనుకుంటుందని అన్నారు.ఇవే గనుక అమలు జరిగితే రైతులు తమ భూముల్ని వదిలిపెట్టి ఆ భూముల్లోనే కూలీలుగా మారి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయాల్సి ఉంటుందని అన్నారు.పౌర సమాజానికి సంబంధించిన కొత్త క్రిమినల్ చట్టాలను తీసుకొచ్చి పోలీస్ వ్యవస్థకు మరిన్ని అధికారాలు కట్టబెట్టి ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు కావలసినటువంటి చట్ట సవరణలు చేశారని గుర్తు చేశారు.సామాన్యులు,పేదలపై భారాలు మోపుతూ ధనవంతులకు,కార్పొరేట్ శక్తులకు అనేక రాయితీలుస్తుందని అన్నారు.ఉద్యమాలు చేస్తున్నటువంటి ప్రజాసంఘాలపైన,ప్రశ్నించే మేధావుల పైన ఉక్కుపాదం మోపుతుందని అన్నారు.ప్రజలను,కార్మికులను ఐక్యంగా ఉండనీయకుండా మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటుందని అన్నారు.మతం పేరుతో,కులం పేరుతో,దేవుడి పేరుతో సెంటిమెంట్ రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు.మెజారిటీ ప్రజల పైన భారాలు వేస్తూ,మైనారిటీలుగా ఉన్న కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు,కర్షకులు,సమస్త ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు.స్టెర్లింగ్ స్టోనెక్స్,గ్రామపంచాయతీ,పెయింటింగ్ వర్కర్స్,ఆటో డ్రైవర్స్ యూనియన్ల జెండాలు ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,సిఐటియు మండల కన్వీనర్ కందాడి దేవేందర్ రెడ్డి,గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,పార్టీ పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్,ఎరుకలి బిక్షపతి,రేసు రామచంద్రారెడ్డి,బండారు శ్రీరాములు,నాయకులు దండబోయిన శ్రీశైలం,మంద చక్రపాణి,చీర నగేష్,శివగల్ల పాండు,జంగయ్య,నరసమ్మ,సుధాకర్,ఎర్రనోళ్ల లక్ష్మయ్య,పొట్ట మైసయ్య,గుంటిమీది యాదగిరి,బాలరాజు,పంజాల అంజయ్య,మంచాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి కొమిరె వెంకన్నకు డాక్టరేట్.



**జనసముద్రం న్యూస్ మే 1**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లో ప్రముఖ ప్రజాకవి, సాహితీ వేత్త, సామాజిక ఉద్యమకారుడు కొమిరె వెంకన్న అలియాస్ సాకీ వికాస్ కు డాక్టరేట్ దక్కింది. సాకీ వికాస్ పేరుతో సాహిత్య, కళారంగంలో చేసిన కృషికి ఈ అరుదైన డాక్టరేట్ పురస్కారం లభించింది. న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ , హైదరాబాద్ ( ఆఫిలేటెడ్ కాలిఫోర్నియా యుఎస్ఏ)వారి చే ఏప్రిల్ 30 న హైదరాబాద్ లోని రవీంద్ర భారతీ లో యూనివర్సిటీ యాజమాన్యం మరియు సెలెక్షన్ బోర్డు సభ్యుల చేతుల మీదుగా ఈ డాక్టరేట్ పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా నేటి మహబూబాద్ జిల్లాలో మారుమూల ఏజెన్సీ వెనుకబడిన కుగ్రామమైన బయ్యారం( ఇర్సులాపురం)లో నిరుపేద దళిత కుటుంబంలో కొమిరే ఎల్లమ్మ , చంద్రయ్య లకు మొదటి సంతానంగా పుట్టి బాల్య దశ నుండే అనేక ప్రజా సామాజిక ఉద్యమాలలో పాల్గొని సాహిత్య కళా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను స్థాయిని స్థానాన్ని ప్రజల పరచుకున్న కొమిర వెంకన్న ( సాకీవికాస్ ) కు డాక్టరేట్ పురస్కారం రావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులు, శ్రేయోభిలాషులు ,అభిమానులు ఆనందహర్షతిరేకాలు వ్యక్తం చేశారు. మరిన్ని అవార్డులు, రివార్డులు భవిష్యత్తు లో తీసుకోవాలని , మరింత ఉన్నత స్థాయి కి ఎదగాలని కాంక్షించారు.

## 1104 యూనియన్ కార్మికుల దినోత్సవ సందర్భంగా సంబురాలు



**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్:**
గురువారం కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా విద్యుత్ కార్మికులు ఆమనగల్లు సబ్ డివిజన్ పరిధిలో శ్రమశక్తి అవార్డు గ్రహీత 1104 యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ సాయిబాబా పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ గౌడ్, కందుకూరు డివిజన్ సెక్రెటరీ నరేందర్ రెడ్డి, డివిజన్ సెక్రెటరీ లక్ష్మణ్ సబ్ డివిజన్ నాయకులు అశోక్ భాను ప్రకాష్ వెంకటయ్య. శ్రీనివాస్ విజయ్. వెంకటేష్, మౌజామ్. యాదగిరి.షాబుద్దీన్. రాజౌజి .వీరయ్య మహేష్. బిక్షపతి.మణికంఠ సాయి .రమేష్. శ్రీనివాస్. తదితరులు పాల్గోన్నారు.

## ప్రపంచ కార్మికులారా ఏకంకండి.

- మేడే సందర్భంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

**జనసముద్రం న్యూస్ మే 1**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ముఖ్య శ్రేణులు మే డే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు.ప్రపంచ కార్మికులారా ఏకంకండి మీరు కోల్పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప. మేడే వర్ధిల్లాలి. ప్రతి ఫస్ట్ కి కార్మిక దినోత్సవం జరుపుకుంటారు. మే ఫస్ట్ ను కార్మికుల పని పరిస్థితి గురించి 8 గంటల పని దినాల గురించి మాట్లాడుకుంటారు. ఈరోజు గంధంపల్లిలో మేడే జెండాను ఆవిష్కరించిన న్యూ డెమోక్రసీ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాదంశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు కగారే ఆపరేషన్ నిర్వహించి మావోయిస్టుల పేరుతో అనేకమంది ప్రాణాలను తీసుకుంటున్నాడు కర్రెగుట్ట అడవుల్లో ఎంతోమందిని ఊస కూతకొస్తున్నాడు మేడే సందర్భంగా కాగారే ఆపరేషన్ వెంటనే రద్దు పరచి వారితో చర్చలు జరిపి దీనికి ఫుల్ స్టాప్ పెట్టాలని ఈ సందర్భంగా మాట్లాడారు. అలాగే 18 గంటల పని దినాలను నుండి విముక్తి కలిగించి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నాం అని అన్నారు. చికాగో అడవుల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయి కార్మికులకు అండగా నిలిచారు అని అన్నారు ఈ కార్యక్రమంలో మేడే జెండాను రామకృష్ణ ఆవిష్కరించారు కార్మికులంతా







చైతన్యవంతులై పనికి తగ్గ ఫలితం పొందే విధంగా ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోయేది ఏమీ లేదు బావిస సంకెళ్లు తప్ప అని నినాదంతో మే డే వర్ధిల్లాలి అని స్లొగన్స్ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు మాదశెట్టి నాగేశ్వరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బండారి ఐలయ్య చల్ల కృష్ణ యాతం రమణారెడ్డి తమ్మిశెట్టి నాగేశ్వరావు వెంకట్రావు రాంబాబు లాలయ్య మస్తాన్ చింత రమేష్ ఇనుపనూరు ప్రసాద్ రామకృష్ణ నిరంజన్ సైదులు చెరుకుపల్లి గోపి సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు కార్మికులు సుతారి యూనియన్ కార్మికులు ఆటో యూనియన్ ఐ ఎఫ్ టి యు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని విధి నిర్వహణలో అడ్డుపడడాన్ని ప్రైవేట్ ఆసుపత్రి యజమాన్యం కేస్ పెట్టడాన్ని ఖండించిన జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్



**జనసముద్రం న్యూస్ : మే 1 (పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్)**
విధి నిర్వహణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. అన్న ప్రసన్న గోదావరిఖనిలో ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో తనిఖీ నిర్వహించి అన్ రిజిస్టర్డ్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించి తగిన చర్యలు తీసుకొనుచుండగా విధులకు విధులకు అడ్డుపడడం , వారిపైనే యజమాన్యం వారి ఉద్యోగులచే కేసు పెట్టించడం సమంజసం కాదని ఈ సంఘటన ను ఖండిస్తూ జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సీనియర్ డాక్టర్లు గురువారం రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి వారి సంఘీభావాన్ని తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే అధికారులకు సహకరించాలని కోరారు.

## ప్రధానమంత్రి మోడీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించిన బాలగోని వెంకటేష్ గౌడ్





- ఎన్డీఏ ప్రభుత్వం క్యాబినెట్లో జనగణనతో పాటు కులగణనను చేయాలి అన్న ఆలోచనను స్వాగతిస్తున్నాం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.01)**
జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలో మాజీ వార్డు సభ్యులు బాలగోని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కుల గణన పై కేంద్ర క్యాబ్ నేట్ కీలక నిర్ణయం దేశంలో కుల గణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.జనాభా లెక్కల్లోనే కులగణనను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది.కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని ఆయా రాష్ట్రాలలో చేపడుతున్న సర్వేలో పారదర్శకతలేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.నేడు కేంద్రం తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలు మంత్రి అశ్విని వైష్ణవి వెల్లడించారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మకమైన కుల గణన సర్వేకు కేంద్రం కూడా ఆమోదించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో యు.వెంకటేష్,బి.రాజేందర్,ఎం.అర్జున్,జి.రమేష్,జాఫర్ హుస్సేన్,లక్ష్మీ,వనజ,స్వాతి,కవిత,స్వప్న,శ్రీధర్,అలీ,యోగేష్,కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో భువనగిరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 100% ఉత్తీర్ణత

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.01)**
జనసముద్రం న్యూస్ భువనగిరి:–ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు.28 మంది పరీక్షకు హాజరు అవగా 8 మందికి 500 పైగా మార్కులు సాధించడం గమనార్హం.అందరూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో పాటు సిహెచ్.మల్లిక 543 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది.డి.సాత్విక మరియు డి.భార్గవి 540 మార్కులు,బి.నివేదిత 538 మార్కులతో 3 వ స్థానంలో నిలించింది.500 పైగా మార్కులు సాధించిన 8 మంది బాలికలే కావడం ప్రశంసనీయం.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అఖిల మాట్లాడుతూ 100 శాతం ఉత్తీర్ణత మరియు అత్యధిక మంది విద్యార్థులకు ఉన్నత మార్కులు రావడం మా పాఠశాలలో ఇతర పాఠశాలలలా ఒకరిద్దరు విద్యార్థుల పై అధిక శ్రద్ధ వహించడం లాంటి వ్యాపార




దృక్పథంతో కాకుండా అందరు విద్యార్థులపై శ్రద్ధ వహించడాన్ని నిర్ధారిస్తుందని తెలిపారు.గత 18 సంవత్సరాలు ఎన్నో రాష్ట్ర మరియు జిల్లా స్థాయి ర్యాంకులు సాధిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.పాఠశాల ఆవరణలో భానసంచ కాల్చి విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంబరాలు జరుపుకున్నారు.

## శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ ను ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్ అవెజ్ చిస్తి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.01)**
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో జగదేవ్ పూర్ చౌరస్తా,ఆర్కే హాస్పిటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ ను ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అవెజ్ చిస్తి.అనంతరం చర్మ వ్యాధి నిపుణులు డా.శ్రీనాథ్ మరియు హాస్పటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.వారితోపాటు మత గురువు అక్బర్ మౌలానా,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ అతహర్,డాక్టర్ రాజ్ కుమార్,డాక్టర్ సుమంత్డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకూ సమానత్వం కల్పించడమే బిజెపి లక్ష్యం

**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్:**
బీసీలకు రాబోయే జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి. మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.దూరదృష్టి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. రానున్న జనాభా లెక్కల్లో భాగంగా కులగణనను చేపట్టాలని రాజకీయ వ్యవహారాలపై కేంద్ర క్యాబినెట్ కమిటీ ఆమోదించినట్టు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. ప్రకటించారు.ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా వెనుకబడిన వర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకునేందుకు దోహదపడుతుంది. సమగ్ర అభివృద్ధి కోసం లక్ష్యమైన విధానాలను రూపొందించేందుకు ఇది మార్గం వేస్తుంది.ఇంత గొప్ప, సమానత్వాన్ని నెలకొల్పే నిర్ణయానికి గాను మోదీ జీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను.యావత్ దేశ వ్యాప్తంగా ఇప్పటికే అనేక సమస్యలను పరిష్కారం



దిశగా తీసుకెళ్తూ అన్ని వర్గాలకు ఫలాలను అందిస్తున్న మోడీ గారికి మరియు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎస్సీ ఎస్టీ బీసి లకు ఇప్పటికే అనేక రకాలైన ప్రయోజనాలు కలిగే విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పంపి బీసీల పట్ల కేంద్రం తన నిబద్ధతను చాటి చెప్పింది. రాబోయే రోజుల్లో బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి 100% ఎస్సీ ఎస్టీ బీసీలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

# శ్రామికులే లేకపోతే దేశ నిర్మాణం లేదు:ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మే.01.**
కార్మికుల దినోత్సవ...మేడే వేడుకల్లో పాల్గొన్న కూటమి నాయకులు...కార్మిక, కర్షక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలిపిన...నాయకులు కార్మికుల శ్రమ శక్తి లేనిదే.... దేశ అభివృద్ధి ఉండదని ఎంపీ వల్లభనేని బాలసౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ తాలూకా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జైన్ సత్రంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ మేడే వేడుకల్లో కూటమి నేతలతో కలిసి ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... కార్మిక వర్గాలకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకమన్నారు. కార్మిక,



కర్షక శక్తి లేనిదే సమాజ నిర్మాణం ఉండదన్నారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం శ్రామికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కార్మిక వర్గాలకు పెద్దపీట వేసేలా కూటమి ప్రభుత్వం కోటి మందికి బీమా సౌకర్యం కల్పించడంతోపాటుగా, వారి అభ్యున్నతికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జగన్ హయాంలో కార్మిక వ్యవస్థని నిర్వీర్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో కార్మిక వ్యవస్థ తిరిగి ఊపిరి పోసుకుంటుందన్నారు. కార్మిక వర్గాల శ్రేయస్సుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లూరి డాల్ఫిన్, కార్యదర్శి పెనుమూడి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు గోకరకొండ హరినాథ్,కోశాధికారి మద్దాలి నాగరాజారావు, పెద్ద సంఖ్యలో కార్మికులు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రగడవరం గ్రామం 172వ బూత్ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కూటమి నాయకులు మరియు సచివాలయం సిబ్బందితో ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరిగింది.



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే1**
ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందజేసి వారి మోహంలో చిరునవ్వు చిందేలా చేశారు, పెన్షన్ అందుకున్న పెన్షన్ దారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ కూటమి ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రగడవరం మెయిన్ విలేజ్ బూత్ కన్వీనర్లు కూటమి నాయకులుపాల్గొన్నారు..

## చింతలపూడి నియోజకవర్గంలో మొదలైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి శాసనసభ్యులు రోషన్



**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే1**
రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ పండుగ మొదలైంది. ఒకటో తేదీ రావడంతో సచివాలయ సిబ్బంది లింగపాలెం లో లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యేతో పాటు కూటమి నాయకులు సహా స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అర్హులకు పింఛన్లను అందజేశారు.ఏలూరు జిల్లాలోని చింతలపూడి నియోజకవర్గమైన లింగపాలెం గ్రామంలో గురువారం చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఓటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. ఈ ఉదయం నుంచే ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రజాసేవకే పని చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## లబ్ధిదారులకు ప్రభుత్వ పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము...

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మే.01.**
పేద వర్గాల అభ్యున్నతికి సూపర్ సిక్స్ పథకాలు అమలు:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము లబ్ధిదారులకు ప్రభుత్వ పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే... పేదల ముఖంలో నవ్వు చూడాలని, వారి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ పట్టణంలోని 23,24 వార్డుల్లో ఎమ్మెల్యే రాము గురువారం ఉదయం ప్రభుత్వ పింఛన్లు పంపిణీ చేశారు.వార్డుల్లోని లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన భార్య సుఖదతో కలిసి పింఛన్ మొత్తాన్ని అందించారు. అదేవిధంగా వారి సంక్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు.



వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లను పెంచినట్లు, ఆ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు పంప్రాజు సాంబయ్య, పొట్లూరి కృష్ణారావు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కనిపెడ గ్రామం లో మండుటెండ ను లెక్కచేయకుండా పండుగ వాతావరణం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేసిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే1**
చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ మండే ఎండను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లి వృద్ధాప్య, వితంతు, వికలాంగ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందజేసి వారి మోహంలో చిరునవ్వు చిందేలా చేశారు, పెన్షన్ అందుకున్న పెన్షన్ దారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ కూటమి ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు ఆనంద భాష్పలతో తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మాజీ ఏఎంసి చైర్మన్



జగ్గవరపు ముత్తారెడ్డి , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో మేడే జెండావిష్కరణలు



**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే1**
చింతలపూడి పట్టణం మరియు ప్రగడవరం కార్యాలయం వద్ద, శివాపురం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాలను కార్మికవర్గం మేడే ప్రదర్శనలు జరిపి జెండా అవిష్కరణలు కార్మికవర్గం ఉత్సాహంగా జరుపుకొన్నారు. మేడే వర్ధిల్లాలని, నష్టపరిచే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని నినాదాలు చేసారు. మున్సిపల్ ఆఫీస్ వద్ద యుటిఎఫ్ జిల్లా నాయకులు పూరేటి శ్రీనివాస్, సిటీ మెడికల్ వద్ద సీనియర్ నాయకులు ఎస్. సూర్యకుమార్, ప్రజా సంఘాలు కార్యాలయం వద్ద సిఐటియు మండల కార్యదర్శి ఎం. బాలరాజు, ప్రభుత్వాసుపత్రి వద్ద సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు, అంగన్వాడీ కార్యాలయం వద్ద యూనియన్ నాయకులు ఎన్. సరోజిని, టి. మాణిక్యం, జి సరళ దేవి, ఫైర్ స్టేషన్ సెంటర్ లో పుష్పరాణి, లక్ష్మీ రాజ్యం,ప్రగడవరం పంచాయతీ కార్యాలయం వద్ద కె. చంద్రశేఖర్ రెడ్డి, శివాపురంలో ఎన్. సువర్ణ రాజు, సిపిఎం కార్యాలయం వద్ద పి. పాండురంగారావు జెండా ఆవిష్కరణలు జరిపారు. ఈ కార్యక్రమంలో మండల అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన కంభంపాటి అనిల్ జన్మదిన వేడుకలు



**జనసముద్రంన్యూస్,మే 1, మాచర్ల**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ఎస్కే జానీ భాష , పత్తిపాటి నాగేంద్ర మరియు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అనిల్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి దుశ్శాలువాతో సన్మానించారు.

## దొనకొండ మండలం అదనపు తాసిల్దారిగా బాధ్యతలు చేపట్టిన దర్శి తాసిల్దార్ ఎం . శ్రావణ్ కుమార్



**జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి**
స్థానిక దొనకొండ మండలంలో అదనపు తాసిల్దారిగా బాధ్యతలు చేపట్టిన దర్శి తాసిల్దార్ ఎం. శ్రావణ్ కుమార్ ను పలువురు నాయకులు మరియు ఆఫీసు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపి . శాలువాలతో పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలిపారు. తదుపరి శ్రవణ్ కుమార్ సిబ్బందితో పలు విషయాల గురించి చర్చించడం జరిగింది. రేపు జరగబోయే ప్రధానమంత్రి మోడీ కార్యక్రమంలో ఇటువంటి ప్రణాళికలు ఏమిటి అని తాసిల్దార్ అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు. రెవిన్యూ శాఖ సిబ్బంది. పంచాయితీ మరియు మండల అభివృద్ధి కార్యాలయం సిబ్బంది. తదితరులు అభినందనలు తెలపడం జరిగింది

## మాచర్ల లో ఘనంగా జరిగిన “మేడే” కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మే 1, మాచర్ల**
ది.01-05-2025 గురువారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని ఏపీ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ భవనం నందు దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మేడే వర్ధిల్లాలి ,కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా దళిత బహుజనసంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులందరికీ ముందుగా మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు 8 గంటల పని దినాల కొరకు పోరాడి ప్రాణాలర్పించిన రోజును గుర్తు చేసుకుంటూ వారు కార్మికుల విజయాన్ని, ఐక్యతను చాటుచూ ప్రపంచ కార్మికులందరూ మే 1 తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటారని అన్నారు.ఈదేశంలో కార్మిక హక్కులు చట్టాలను చేసింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాజ్యాంగం కార్మికులకు కల్పించిన హక్కులను చట్టాలను సక్రమంగా అమలు చేయాలన్నారు . దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ... అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్మిక ఉద్యమం నేటి ప్రపంచవ్యాప్తంగా సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ మేడే కార్యక్రమం జరుపుకుంటారని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్టికల్ 32 ప్రకారం స్త్రీ,పురుష భేదం లేకుండా అందరికీ సమానమైన హక్కులు కల్పించి, ఈ దేశంలో కార్మిక శాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు కొనియాడారు. సీనియర్ దళిత నాయకుడు



జక్రయ్య మాట్లాడుతూ... గత ప్రభుత్వం కార్మికులను, వాళ్ళ చట్టాలను కాల రాశారని, కార్మిక శాఖ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేశారని రాష్ట్రంలో ఉన్న కార్మికులు వలసల వెళ్ళటం జరిగిందని, అందుకుగాను కార్మికులంతా ఐక్యంగా ఉండి గత ప్రభుత్వాన్ని ఓడించారని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్మికుల యొక్క చట్టాలను, హక్కులను అమలు చేయాలని, సంక్షేమ బోర్డును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. మాచర్ల నియోజకవర్గం బిసి మహిళా నాయకురాలు కొరదల జ్యోతి మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా మేడే కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళా కార్మికుల కోసం వారి హక్కుల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.శ్రీ వీర బ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గురజాల అప్పారావు మాట్లాడుతూ... చికాగో నగరంలో మరణించిన కార్మికులను గుర్తు చేసుకుంటూ కార్మిక వర్గ పోరాట ప్రతిమకు గుర్తుగా ఈ మే డే వేడుకల కార్యక్రమాన్ని కార్మికులంతా జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు, గోపవరపు నళిని తదితరులు పాల్గొన్నారు.

## యజమాని పింఛను తీసుకుంటూ చనిపోయిన అతి కొద్ది రోజుల్లోనే భార్యకు ఎన్టీఆర్ భరోసా పింఛను మంజూరు చేసి, వారి కుటుంబానికి అండగా ఉంటుంది ఈ కూటమి ప్రభుత్వం - ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్



**జన సముద్రం న్యూస్ చింతలపూడి పరిధిని మే1**
చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ మరియు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ గార్ల ఆదేశాల మేరకు చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో చింతలపూడి మండలంలోని పాత చింతలపూడి గ్రామంలో ఇటీవల బోడ వజ్రం అనే వ్యక్తి కాలం చేసిన అతి కొద్ది రోజుల్లోనే అదే పెన్షన్ ను వారి భార్య వెంకాయమ్మ కి మంజూరు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని కుటుంబ యజమాని చనిపోయిన వెంటనే ఆ స్థానంలో వారి భార్యకు పింఛను అందజేయడంతో వారి ఆనందానికి అవధులు లేవని బోడా నాగభూషణం అన్నారు. ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం మనందరి సంక్షేమ ప్రభుత్వం అని ప్రజలందరితో పాటు పించను దారులందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అనీష్ అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ముళ్లగిరి అచ్చయ్య, ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శి బోడ సాగర్, వెలగపల్లి సర్వేశ్వరరావు,సురేంద్ర,పీక నాగేంద్ర,గుమ్మల్ల రంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ జంక్షన్ లో వడ్లది కృష్ణ అబ్బాయి రఘు బాబు వాళ్ళ పాపకి ఓణీల ఫంక్షన్ జరిగింది

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 1**
కార్యక్రమంలో ఏలూరు జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు ఏలూరు జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరావు రాష్ట్ర సెక్రెటరీ కొప్పాక వీర వెంకట సత్యనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆచంట సాయి బాబు ద్రాక్ష వరపు గంగాధర రావు నూజివేటి రంగస్వామి మరి కొంతమంది ఆ ఫంక్షన్



కి హాజర్ కావడం జరిగింది.

# మే డే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలి

- దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.01)**

జనసముద్రం న్యూస్ భువనగిరి:-మే డే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.గురువారం రోజున 139వ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో మండలంలో ఉన్న హమాలి మున్సిపల్ భవన నిర్మాణం గ్రామపంచాయతీ తదితర రంగాల జెండాలను ఎగురవేసుకొని,భువనగిరి పట్టణంలోని ఉన్న జూనియర్ కళాశాల గ్రౌండ్ లో జూనియర్ సభ నిర్వహించడం జరిగింది.సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ అమెరికా దేశంలో చికాగో నగరంలో హే మార్కెట్లో పెట్టుబడుదారులు కార్మికులతో 12 గంటలు పని చేయించుకుంటూ,ఎలాంటి కార్మిక చట్టాలను అమలు చేయకుండా శ్రమదోపిడి చేస్తున్న రోజుల్లో కార్మిక వర్గం కుల,మతం,ప్రాంతం,ఆడ,మగ అనే తేడా లేకుండా ఐక్యంగా పోరాటం చేసి ఎనిమిది గంటల పని దినం



కావాలని కార్మిక చట్టాలు కావాలని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న సందర్భంగా అమెరికా సామ్రాజ్యవాదం పోలీసులతో కాల్పులు జరిపి అనేక మంది కార్మికులను చంపడం జరిగిందని,చాలామంది శతఘాతులయ్యారని,ఆ పోరాట ఫలితమే ఏర్పడిన రోజు మే డే అని కార్మికులు దిక్సూచి తీసుకోవాలని,కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కార్పొరేట్ శక్తులకు కార్మికులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ చట్టసభల్లో అనేక రకమైన బిల్లును తీసుకొస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి సామాజిక భద్రత అయిన ఈఎస్ఐ,పిఎఫ్ మహిళలకు రక్షణ సౌకర్యాలు లాంటివి అమలు చేయకుండా యాజమాన్యాలకు వత్తాసు పలుకుతూ బ్రిటిష్ వారి కంటే ఎక్కువ కార్మికులతో పని చేయించుకుంటూ శ్రమను దోచుకుంటున్నారని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన కార్మికుల బతుకుల్లో మార్పు రాలేదని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి,అధికారులకు వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాల అవలంబించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మేడే అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు రామకుమారి,సిఐటియు పట్టణ కన్వీనర్ గంధమల్ల మాతయ్య,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సత్తయ్య,వెంకటేశం,రామకృష్ణారెడ్డి,భవన నిర్మాణ కార్మిక యూనియన్ నాయకులు ప్రసాద్,ఎల్లమ్మ,లక్ష్మమ్మ,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాజయ్య,రవివరమ్మ,శాంతమ్మ,లక్ష్మీ,రాణి తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం




- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా 139వ మే డే

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 1**

మహబూబాబాద్ జిల్లాలో ప్రపంచ కార్మికుల పోరాట దినోత్సవం 139 వ మే డే సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐ ఎఫ్ టి యు సంఘాల ఆధ్వర్యంలో శ్రీనివాస మిల్లు రాజ్ దాల్ మిల్ శ్రీరామ మిల్ ఆధ్వర్యంలో ముకుంద టాకీస్ సెంటర్ ఎదురుగాపెట్రోల్ బంక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బైపాస్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస సెంటర్లో ప్రగతి నగర్ దొరన్న నగర్ కాలనీ సామ పూలక్క నగర్ బట్టు అంజయ్య నగర్ కనకయ్య నగర్ తదితర సెంటర్లలో అరుణ పతాకాలు ఎగరవేసి ఘనంగా మేడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ లింగన్న జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ లు పాల్గొని మాట్లాడుతూ చికాగో కార్మికులు చిందించిన రక్తముతో సృష్టించినదే ఎర్రజెండా అని కొనియాడారు. ఎర్రజెండా వెలుగులో ప్రపంచంలో, దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని, పీడిత ప్రజలు పోరాడి అనేక హక్కులు సాధించుకున్నారని తెలిపారు. రాచరిక ప్రభుత్వాలను సైతం నేలమట్టం చేసిన చరిత్ర ఎర్రజెండాకు ఉన్నదని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఎర్రజెండా నాయకత్వంలో అనేక తిరుగుబాట్లు జరిగాయని, భూమి సమస్య ప్రాతిపదికన దున్నేవానికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాల భూములను పీడిత ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర ఎర్రజెండాకే దక్కిందని అన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుండి ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి సాధించుకున్న అనేక ప్రజా, కార్మిక చట్టాలను నేడు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కుతున్నదని, బహుళ జాతి సంస్థలకు, కార్పొరేటు అదాని, అంబానీలకు దేశ సంపదను కట్టబెట్టడమే కాక, అనేక రాయితీలు ఇచ్చి కార్పోరేటర్లు అందలంలోకి ఎక్కించిందని, ప్రజలపై తీవ్రమైన పన్నుల భారాన్ని మోపిందని హెద్దేవా చేశారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని మోడీ ప్రభుత్వం 12 గంటలకు పెంచిందని, ఇది బడా కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడేదే తప్ప కార్మిక వర్గానికి, పేద ప్రజలకు ఉపయోగపడేది కాదని అన్నారు. దేశభక్తి ముసుగులో మెజారిటీ ప్రజలను రెచ్చగొట్టి మైనారిటీ ప్రజలపై దాడులకు పుసిగొల్పుతున్నదని దుయ్యబట్టారు. అడవులపై ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం మూకుమ్మడిగా ఆపరేషన్ కగారు పేరుతో దాడులు చేస్తూ హత్యల గురుచేస్తుందని తెలిపారు .రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను ఇప్పటివరకు అమలు చేయలేక పోయిందని పేర్కొన్నారు. మేడే చికాగో కార్మికుల అందించిన పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్ జిల్లా కోశాధికారి తెలబోయిన లక్ష్మయ్య జిల్లా నాయకులు తెలబోయిన కృష్ణ అల్లి ఏకాంబరం పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు స్వామీ పాపయ్య బట్టు చైతన్య పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మధు హమాలి భవన నిర్మాణ కార్మికులు పెట్రోల్ బంక్ యూనియన్ నాయకులు సురేష్ రామ్మూర్తి ఉపేందర్ వెంకన్న రవి కృష్ణ శ్యామ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణపల్లి పాఠశాలలో వేసవి ప్రత్యేక తరగతులు ప్రారంభం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 1**

మహబూబాబాద్ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో వేసవి ప్రత్యేక తరగతులను జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో మే నెల ఒకటో తేదీ నుండి 31 తేదీ వరకు నెల రోజుల పాటు ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థులకు వేసవి ప్రత్యేక తరగతులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్, వేదిక్ మాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర విషయాలలో ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని బ్రాహ్మణపల్లి, కొమ్ముగూడెం, జిల్లెల్లగూడ విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము 9, 10 తరగతులకు వేసవిలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని భావిస్తున్నదని దానికంటే ముందే బ్రాహ్మణపల్లి పాఠశాలలో స్వచ్ఛందంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు వేసవిలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించటము మంచి పరిణామమని అన్నారు. విద్యార్థుల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ విధంగా వేసవిలో ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి స్వచ్ఛందంగా



ముందుకు వచ్చినందుకు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలతో, పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని కోరారు. ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లా మొదటి స్థానాన్ని సాధించడం జరిగిందని. ఈ ఫలితాలను సాధించడంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,జిల్లా అధికారుల సమిష్టి కృషి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్య ప్రకాష్, బొమ్మెర కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్, బానోత్ శంకర్, గిద్దె శృతి, గ్రామస్తులు పాషా, అఫ్రోజ్, శ్రీనివాస్,ముఖేష్ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలనీ లో రోడ్లు వేయిస్తాననిన హామీ ఇచ్చిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 2**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయి నగర్లో మెయిన్ రోడ్డు మరియు రోడ్డు నెంబర్ 2 లో సీసీ రోడ్లు లేక సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి కాలనీ కి వెళ్లి సమస్యను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తైయ్యాయి కాబట్టి ఈస్ట్ సాయి నగర్ కాలనీ లో సీసీ రోడ్లు నిర్మిచవలసి ఉందని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా నిర్మించిన రాంపులను కాలనీ వారితో మాట్లాడి తొలగించి రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెడతామని అన్నారు. విషయాన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ కి మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో ఇనాగ్రేషన్ చేసి రోడ్డు నిర్మాణ పనులు



మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, రాజారెడ్డి, తిరుపతి రెడ్డి, శేఖర్ రెడ్డి, నర్సయ్య, బాలీశ్వర్, సతీష్, కోటేశ్వరరావు, ప్రసాద్, పార్వతీశం, ఇంద్రారెడ్డి, కొండలరావు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పోరాట ఫలితమే దేశవ్యాప్త కులగణన

- డా. భూక్య మురళీ నాయక్,శాసనసభ్యులు,

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే1**



మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం,.కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితంగానే దేశవ్యాప్త కులగణన అని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ అన్నాడు. జనగణనతో పాటు కులగణన కూడా చేస్తామంటూ కేంద్రప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ నేతల సంబరాలు మిన్నంటాయి. జాతీయ బిసి5సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు నేతృత్వంలో మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశాడు. ఎమ్మెల్యే మురళీ నాయక్ కు శాలువాతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. అనంతరం మురళీ నాయక్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీసీలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాల కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందన్నాడు. దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ బీసీ కుల గణన ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతిగా నిలిచిందన్నాడు. భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి సంఘాలు చేసిన పోరాట ఫలితమే దేశవ్యాప్త కులగణన అని అన్నాడు. విద్య, వైద్య, రాజకీయ, ఉద్యోగ, పదోన్నతుల్లో బీసీలు ఎదుర్కొంటున్న అసమానతలు తొలగుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. అదేవిధంగా బిసిలకు కేంద్రంలో ఒక మంత్రిత్వశాఖను కూడా ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసాడు. బీసీల భవిష్యత్తుకు బంగారుబాట వేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ఒక విజన్ ద్వారా ముందుకు పోతోందని అన్నాడు.ఇంకా ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీసీ నేతలు మాజీ వార్డు కౌన్సిలర్ పోతురాజు, పద్మం ప్రవీణ్, అరేండ్ల వెంకటేశ్వర్లు, గోనె శ్యామ్ రావు, సిరిపురం వీరన్న, మహ్మద్ అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాల్లి.



**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్:**

ఆమనగల్ మండల కేంద్రంలో శ్రీశైలం జాతీయ రహదారిపై సీఐటీయూ జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం ఆమనగల్ ఏరియా పిప్పళ్ళ శివ శంకర్. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ మేడే జిందాబాద్ శ్రీకాకుళం లో ఎర్రగుడ్డలతో రక్తముదలతో ఏర్పడిన జెండా ఎర్రజెండా అంటూ కనీస వేతనం 8 గంటల పని దినం కోసం ఏర్పడినట్టే న మే డే అని ఆమనగల్ మండలంలో మున్సిపాలిటీ కార్మికులు కనీస వేతనం అమలు చేయకుండా 12 వేలకే మున్సిపల్ ని శుభ్రంగా ఉంచుతున్నారని కానీ కార్మికులకు వారికి మాత్రం సుప్రీంకోర్టు చెప్పినట్టు ఒక కుటుంబం బతకాలంటే 24 వేల వేతనం ఇవ్వాలని కోర్టు చెబుతున్న ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాపిశెట్టి రాము మాట్లాడుతూ మున్సిపాల్టీ కార్మికులు వారికి అనేక ఇబ్బందులు ఉన్నాయని వేతనం 24000 ఇవ్వాలని మేడే వర్ధిల్లాలని కార్మికులకు ఈఎస్ఐపి ఇవ్వాలని వాళ్ళ ఆరోగ్యాన్ని ప్రభుత్వం పట్టించుకోవాలని ఆయన అన్నారు ఆమనగల్ మున్సిపాలిటీ కార్మికులు యాదమ్మ మల్లయ్య నాయక్. రాములు. విజయ్ .తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.01)**

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన గొల్లనుకొండ బాలమణి - విష్ణు ల కుమార్తె వివాహానికి హాజరైన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాఘవపురం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి నాయకులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.01)**



జనసముద్రం న్యూస్ మోటకొండూరు మండల అధ్యక్షులు యెల్ల%శీ%ల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాటేపల్లి ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించిన ఘటనలో మృతి చెందిన మోటకొండూరు గ్రామం చందోజి దేవిచరణ్,కాటేపల్లి వాస్తవ్యులు గోనుగుంట్ల సందీప్ గౌడ్,కోనూరు దుర్గాప్రసాద్,ముత్తిరెడ్డిగూడెం బర్మాల సతీష్ కుమార్ కుటుంబాలను పరామర్శించి,ఆర్థిక సహాయం అందించిన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్,బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్,మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి.అదేవిధంగా ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించడం జరిగింది.వారి వెంట రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలే సామాజిక చైతన్య కెరటాలు

- డి ఈ ఓ ఏ. రవీందర్ రెడ్డి
- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 1**

మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి ఫలితాలలో మహబూబాబాద్ జిల్లాను ప్రథమ శ్రేణిలో నిలుపుటలో కృషిచేసిన డీఈవో ఏ .రవీందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో నివసిస్తున్న ప్రజలు ప్రైవేటు పాఠశాలలకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కన్నతల్లిలా కడుపులో పెట్టుకొని సంస్కరింప చేసేటువంటి మన కళ్ళ ముందు ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు వారి పిల్లలను పంపక అట్టి పాఠశాలల్ని నిర్వీర్యం చేయడం ప్రజలకు తగదని ఆ విషయం ప్రజలు తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలు సామాజిక చైతన్య కెరటాలని అక్కడ చదివిన బిడ్డలు మాత్రమే రాజకీయాలలో, సంస్కృతిక , సామాజిక, ఆర్థిక రంగాలలో నిలదొక్కుకొని నూతన సంస్కరణలు చేపట్టి సమాజ చైతన్యానికి దోహదపడి సమసమాజ స్థాపనకు కృషి చేస్తానని వారన్నారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధన నా ఒక్కరి కృషి కాదని ఉపాధ్యాయుల కృషి దాగి ఉందని ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేసే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ కవిత పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస. శ్రీనివాసులు జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ మహబూబాబాద్ నెల్లికుదురు బయ్యారం కొత్తగూడ మండలాల బాధ్యులు ఎస్ రామలింగారెడ్డి వై యాకయ్య ఏం. బావు సింగ్ తీగల రమేష్ కొత్త వెంకటేశ్వర్లు తల్లాడ శ్రీనివాసరావు బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ ముదిగిరి సదయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్న బత్తుల రాంబాబు, పల్నాడు జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 1.**

కుల గణనపై మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ మరియు కాంగ్రెస్ కపటత్వాన్ని బహిర్గతం చేస్తూ ప్రకటన భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నుండి గర్వించదగ్గ నాయకులుగా రాబోయే జాతీయ జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చాలనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం తీసుకున్న మైలురాయి నిర్ణయాన్ని ఓబీసీ మోర్చా హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నది.

ఈ సాహసోపేతమైన మరియు పారదర్శకమైన చర్య సామాజిక న్యాయం, సమాచార విధాన రూపకల్పన మరియు భారతదేశ సామాజిక వ్యవస్థను బలోపేతం చేయడం వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది ఇది బిజెపి నిబద్ధత

భారతదేశంలో చివరి సమగ్ర కుల గణనను బ్రిటిష్ ప్రభుత్వం 1931లో నిర్వహించింది. అప్పటి నుండి, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల డేటా తప్ప, జాతీయ స్థాయిలో అధికారిక కుల గణన జరగలేదు దశాబ్దాలుగా, ఖచ్చితమైన డేటా లేకపోవడం ఇతర వెనుకబడిన తరగతులు మరియు ఇతర అణగారిన వర్గాలకు సంక్షేమ విధానాలను రూపొందించడం మరియు అమలు చేయడంలో ఆటంకం కలిగించింది.

94 సంవత్సరాల తర్వాత ఈ ప్రక్రియను పునరుద్ధరించాలనే మోడీ ప్రభుత్వ నిర్ణయం పారదర్శకత నిబద్ధత కు నిదర్శనం

కాంగ్రెస్ ఎన్నో అంశాలు మూలన పెట్టింది కాంగ్రెస్ దశాబ్దాల రాజకీయ అవకాశవాదాన్ని సమాజం బహిర్గత పరచాలి కుల గణన అంశంపై కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేసే ప్రయత్నం చేసింది అధికారంలో వున్నపుడు కుల గణన వైపు చూడకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, కాంగ్రెస్ పదే పదే కుల గణన డిమాండ్‌ను రాజకీయ నినాదంగా ఉపయోగించుకుంది, దానిని మ్యానిఫెస్టోలు మరియు ప్రజా ర్యాలీలలో హామీ ఇచ్చింది, అయితే,



అధికారంలో ఉన్నప్పుడు, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరంతరం అమలు చేయడంలో విఫలమయ్యాయి.

2010లో, యూపీఏ హయాంలో, కుల గణనను పరిగణనలోకి తీసుకోవడానికి మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేశారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి, పారదర్శక గణన కాకుండా సర్వేను మాత్రమే నిర్వహించాలని ఎంచుకుని సమాజాన్ని మోసం చేసింది సామాజిక ఆర్థిక మరియు కుల గణన నుండి వచ్చిన డేటా పూర్తిగా విడుదల కాలేదు మరియు స్పష్టత మరియు పారదర్శకత లేకపోవడం వల్ల ఈ ఆలోచన దెబ్బతింది.

కాంగ్రెస్ మరియు దాని కూటమి భాగస్వాములు కుల గణనను కేవలం రాజకీయ సాధనంగా ఉపయోగించుకున్నాయి అనే విషయం అందరు గమనించాలి

అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిజమైన ఉద్దేశ్యంతో ఎప్పుడూ కాంగ్రెస్ పని చేయలేదు ఎస్ ఈ సి సి ని ఉపయోగించలేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సరిగ్గా ఎత్తి చూపారు

మోడీ ప్రభుత్వం అధికారిక జనాభా గణన కుల గణన తో నిర్మాణాత్మక, పారదర్శక మరియు చట్టబద్ధమైన రీతిలో నిర్వహించబడుతుందని తెలుస్తున్నది

ఐక్యత, సంక్షేమం మరియు సామాజిక సామరస్యమే బిజెపి విధానం

సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం మరియు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఖచ్చితమైన డేటా అవసరమని మేము విశ్వసిస్తున్నాము జాతీయ జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చడం ద్వారా విధాన రూపకల్పన మరియు అందరి అభివృద్ధి మాటలలో కాకుండా వాస్తవంలోకి వెళ్లనున్నది

ఇది సామాజిక నిర్మాణం కు ఆటంకాలు తొలగిస్తుంది వనరులను మరియు ప్రాతినిధ్యాన్ని నిజంగా అవసరమైన చోట నిర్దేశించడానికి సహాయపడుతుంది.

విచ్ఛిన్నకర ఆలోచనలతో విభజనను నాటిన కాంగ్రెస్ మాదిరిగా కాకుండా, బిజెపి అందరికీ ఐక్యత, పారదర్శకత మరియు అభివృద్ధి కోసం నిలుస్తుంది. ఆర్థికంగా బలహీన వర్గాలకు 10% రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా, సామాజిక వైరుధ్యాలకు కారణం కాకుండా లక్షలాది మందికి ప్రయోజనం చేకూర్చడం ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే సామాజిక న్యాయం పట్ల తన నిబద్ధతను ప్రదర్శించింది.

కుల గణన నిర్వహించాలనే మోడీ ప్రభుత్వ నిర్ణయం ఒక చారిత్రాత్మక మరియు సాహసోపేతమైన అడుగు, ఇది అణగారిన వర్గాలకు సాధికారత కల్పిస్తుంది, దేశం యొక్క సామాజిక మరియు ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుంది మరియు కాంగ్రెస్ పార్టీ యొక్క సుదీర్ఘ అవకాశవాదం మరియు నిష్క్రియాత్మక చరిత్రను బహిర్గతం చేస్తుంది. సంకుచిత ప్రయోజనాలకు అతీతంగా పైకి లేచి, దేశ నిర్మాణం యొక్క నిజమైన స్ఫూర్తితో ఈ జాతీయ జన గణన కు మద్దతు ఇవ్వాలని మేము అన్ని రాజకీయ పార్టీలను మరియు వివిధ వర్గాలను మేధావులను కోరుతు శ్రీ నరేంద్ర మోదీ గారికి ధన్యవాదములు తెలియచేస్తున్నాము సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ కలిసి, మరింత న్యాయమైన మరియు సమగ్ర భారతదేశం వైపు ముందుకు సాగాలి అని ఓబీసీ మోర్చా పిలుపునిస్తున్నది.

# గ్రామీణ బ్యాంకులు విలీనం

- **మే 1 నుంచి అమలు**
- **పల్నాడు జిల్లాతో సహా కొత్త శకం ఆరంభం...**




**జనసముద్రంన్యూస్, మాచర్ల , మే 1:**

ఏపీలో గ్రామీణ బ్యాంకింగ్ రంగంలో చారిత్రాత్మక మార్పు సంభవించింది. రాష్ట్రంలోని నాలుగు ప్రముఖ గ్రామీణ బ్యాంకులైన ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, మరియు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ లు విలీనం చేయబడ్డాయి. ఈ మేరకు భారత ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ నెంబర్ 1625(ఈ) విడుదలైంది. కొత్తగా "ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్"గా రూపొందించబడ్డాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్షిప్ గా నాబార్డ్ మార్గదర్శకంలో ఈ విలీనం చేశారు.ఈ విలీనం మే 1 నుంచి అమలులోకి రానుంది. రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సమూల మార్పులకు నాంది పలుకుతుంది.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక రాష్ట్రం, ఒక గ్రామీణ బ్యాంక్ విధానం కింద ఈ విలీనం జరిగింది. ఈ విధానం గ్రామీణ బ్యాంకుల సామర్థ్యాన్ని పెంచడం, పోటీని తగ్గించడం మరియు ఆర్థిక సేవలను సమర్థవంతంగా అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్షిప్ కింద అమరావతిలో ప్రధాన కార్యాలయంతో పనిచేయనుంది.

విలీనమైన నాలుగు బ్యాంకులు రాష్ట్రంలో, ముఖ్యంగా పల్నాడు జిల్లా వంటి గ్రామీణ ప్రాంతాల్లో కీలక పాత్ర పోషించాయి. పల్నాడు జిల్లా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది, ముఖ్యంగా వ్యవసాయం మరియు చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించిన ఆర్థిక సేవల్లో ఆంధ్ర ప్రగతి, చైతన్య గోదావరి మరియు సప్తగిరి గ్రామీణ బ్యాంకులు ఈ జిల్లాలో విస్తృత శాఖల నెట్‌వర్క్‌ను కలిగి ఉన్నాయి, రైతులకు వ్యవసాయ రుణాలు,మహిళా స్వయం సహాయక బృందాలకు ఆర్థిక సహాయం మరియు ఎంఎస్ఎంఈ లకు మద్దతు అందిస్తున్నాయి. విలీనం తర్వాత, ఈ సేవలు కొత్త బ్యాంక్ కింద మరింత సమర్థవంతంగా కొనసాగనున్నాయి.పల్నాడు జిల్లాలో ఆర్థిక చేరికను మరింత బలోపేతం చేస్తాయి.

**విలీనం యొక్క ప్రభావం**

కొత్త ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ 1,000కి పైగా శాఖలతో, పల్నాడు జిల్లా సహా రాష్ట్రవ్యాప్తంగా సేవలను అందించనుంది. అధీకృత మూలధనం రూ. 2,000 కోట్లుగా నిర్ణయించబడింది. ఈ బ్యాంక్ డిజిటల్ బ్యాంకింగ్, వ్యవసాయ రుణాలు, మరియు సామాజిక భద్రతా పథకాలను విస్తరించడంతో పాటు, ఖర్చులను తగ్గించడానికి సాంకేతిక ఆధునీకరణపై దృష్టి సారిస్తుంది.ఖాతాదారుల ఖాతాలు, సేవలు యథాతథంగా కొనసాగుతాయని, ఆస్తులు మరియు బాధ్యతలు కొత్త బ్యాంకుకు బదిలీ అవుతాయని అధికారులు తెలిపారు. ఉద్యోగుల సీనియారిటీ సమస్యలను నాబార్డ్ మరియు స్పాన్సర్ బ్యాంక్ పరిష్కరిస్తాయి.

**విమర్శలు**

పల్నాడు జిల్లాలోని స్థానికులు మరియు ఉద్యోగులు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడప నుంచి అమరావతికి మార్చడంపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్పు స్థానిక ఉపాధి అవకాశాలను, గ్రామీణ సేవలను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదనంగా, బ్యాంక్ యూనియన్లు గ్రామీణ బ్యాంకులను షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులతో విలీనం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ విలీనం పల్నాడు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సేవలను బలోపేతం చేసే అవకాశం ఉంది. డిజిటల్ బ్యాంకింగ్, వ్యవసాయ రుణాలు సేవల విస్తరణతో కొత్త బ్యాంక్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత శక్తివంతం చేయనుంది. అయితే స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకోవడం, ఆందోళనలను పరిష్కరించడం విజయానికి కీలకం కానుంది. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ఒక ప్రకటనలో పల్నాడు జిల్లా సహా మా ఖాతాదారుల నమ్మకం మాకు బలం. కొత్త బ్యాంక్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోస్తుందని పేర్కొన్నారు.

# 139వ మేడే ను ఘనంగా వాడవాడలా అరుణ పతాకాలని ఆవిష్కరించిన సిపిఐ, ఏఐటీయుసి నాయకులు.

**జనసముద్రంన్యూస్,మే 1, నర్సరావుపేట:**

పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో "మేడే" నాడు కార్మిక వాడలలో, పరిశ్రమల కేంద్రాలలో ఏఐటీయూసీ సిపిఐ అరుణ పతాకాలు ఆవిష్కరించి మేడే ను జిల్లా కేంద్రమైన నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో వద్ద సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మరియు ప్రముఖ న్యాయవాది సీజే ప్రతాప్ అరుణపథకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మికుల శ్రమ, శ్వేద బిందువుల నుండి సృష్టించబడుతున్న సంపద కార్మికులకి చెందాలని, ఎనిమిది గంటల పని దినాల కోసం పోరాడి అసువులు బాసిన కార్మికుల కు ఘనంగా నివాళులర్పిస్తూ యావత్తు కార్మిక వర్గానికి 8 గంటల పని దినాలు సాధించిన కార్మిక శ్రమశక్తి విజయోత్సవాలను మే ఒకటవ తేదీన ఘనంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకోవటం కార్మికుల హక్కు అని, అదేవిధంగా 44 చట్టాల్ని కానీ 29 చట్టాలు రద్దుచేసి మిగతా వాటిని నాలుగు లేబర్ కోడ్ లు చేసి కార్మికులను యాజమాన్యాలపై బానిసలు చేస్తూ 12 గంటలు 18 గంటలు పనులు చేసే విధంగా లేబర్ కోడ్ లు తయారు చేశారని వారు ఆరోపించారు. తక్షణమే లేబర్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన మేడే సందర్భంగా కార్మిక వర్గం అంతా ఒక తాటి మీదకు వచ్చి మరలా హక్కుల కోసం






పోరాటం చేయాల్సినటువంటి అవసరం ఉందని వారన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది సభ్యత్వం కలిగిన ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలు వాడవాడలా అరుణ పతాకాలను ఆవిష్కరించాయి. దానిలో భాగంగా మన నరసరావుపేట పట్టణంలో అన్ని పారిశ్రామిక, కార్మిక శ్రమశక్తి కేంద్రాలలో చిత్రాల సెంటర్ రోడ్డు హరిగారి మిల్లు గాంధీ గాంధీనగర్ ఆర్టీసీ బస్టాండ్ బీ కార్పొరేషన్ఎర్ర జెండాలు ఘనంగా ఎగరవేయడం జరిగింది, నరసరావుపేట ఏరియా కార్యదర్శి చక్రవరం , సత్యనారాయణ రాజు, ఉప్పలపాటి రంగయ్య వైదన వెంకట్ తదితర సెంటర్లో జండాలను ఎగరవేయడం జరిగింది. అనంతరం సిపిఐ కార్యాలయం నుండి మోర్ సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం మీదగా ర్యాలీ నిర్వహించి ఏఐటియుసి కార్యాలయం వద్దకు రావడం జరిగింది ఈ కార్యక్రమంలోఎస్ దేవి ప్రసన్న కుమార్ ,గిరి, సుభాని, జానీ ,సుధీర్ రవి, పవన్ కుమార్ రెడ్డి, కృష్ణారెడ్డి, మాచర్ల కోటేశ్వరావు మరియు విద్యుత్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు ముప్పాళ్ళ కోటేశ్వరరావు జెండాను ఆవిష్కరించగా సిజే ప్రతాప్ అడ్వకేట్ మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ పార్టీ కార్యదర్శి సత్యనారాయణ రాజు, ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.టి.రావు నాయకులు ఆసిఫ్, ప్రేమ్, అనురాధ, నాయకులు డేవిడ్, చక్రం,అంకమ్మరావు, కొండమ్మ, దీనమ్మ, జోజి, సాంసంగ్, వెంకయ్య, జమ్మలమూడి వెంకటేశ్వర్లు, చంద్రపాల్ యాకు, కోయి శీను హర్షత , తదితరులు పాల్గొన్నారు.

# నవోదయం 2.0 కార్యక్రమం పైన మండల స్థాయి కమిటీ రివ్యూ. మాచర్ల ఎమ్మార్వో.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్,మే 1.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటు సారాయి నిర్మూలనకు ప్రతిష్టాత్మకముగాచేపట్టిననవోదయం2.0కార్యక్రమములో భాగంగా మండల స్థాయి కమిటీ సభ్యులైన మాచర్ల తహశీల్దార్ కిరణ్ గారు , ఫారెస్ట్ ఆఫీసర్ . విజయ లక్ష్మి గారు మరియు మాచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ గారు మాచర్ల తహశీల్దార్ వారి కార్యాలయములో మండల స్థాయి కమిటీ రివ్యూ మీటింగ్ జరిగినది. ఈ మీటింగ్ లో నాటు సారాయి నిర్మూలించటానికై మాచర్ల మండలములో A కేటగిరి గ్రామలుగా గుర్తించబడిన హాసనబాద్ తండా చింతలతండా రేగులవరం తండా గ్రామాలలో నాటు సారాయిని నిర్మూలించటానికి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకొని నిరంతర నిఘా ఏర్పాటు చేస్తూ వచ్చిన సమాచారం ప్రకారం దాడులు నిర్వహించటానికి గుంటూర్, పల్నాడు జిల్లాల నుంచి 5 ప్రత్యేక టీము లను ఏర్పాటు చేసుకోవటం జరిగినదని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గారు తెలిపారు. అదే విధముగా మాచర్ల మండ లాన్ని నాటుసారారహిత మండలముగా ప్రకటించుకోవాలని అందు కోసం పాత ముద్దాయిలందరిపై నిఘా ఏర్పాటు చేశామని ఎవరైతే నాటు సారాయి కాయడం మనుకొంటారో వారికి ప్రత్యామ్నాయ జీవనోపాడదికై వారి యొక్క కుటుంబ వివరాలు సేకరిచి వారి యొక్క జాబితాను కలెక్టర్ గారికి వీలైనంత త్వరగా పంపాలని




మాచర్ల తహశీల్దార్ కిరణ్ గారు వారం రోజుల్లో సమర్పించాలని తెలియ పర్చారు. ఆదేవిధముగా నాటు సారాయి తయారీకి ప్రధాన ముడి సరుకయిన బెల్లం కొనుగోలు,అమ్మకాలను క్రమబద్దీకరిస్తూ నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని చర్చించుకున్నారు. ఎవరైన ఫారెస్ట్ భూములలో నాటు సారాయి కాసినట్టయితే ఎక్సైజ్ చట్టాలతోపాటు ఫారెస్ట్ చట్టాలు కూడ అమలుపరుస్తామని ఫారెస్ట్ ఆఫీసర్ . విజయ లక్ష్మి గారు తెలియ పరిచారు.

అదే విధముగా నవోదయం-2.0 కార్యక్రమము విజయవంతం కావటానికి ప్రజలు అందరూ సహకరించాలని , నాటు సారాయి కి సంబదించిన సమాచారం ఉన్నట్లయితే ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గారి సెల్ నెంబర్ 8555966363 కి తెలియ పరచాలని తెలిపారు

# ప్రభు చారిటబుల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి,మే 1**

స్థానిక దొనకొండ మండలంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభు చారిటబుల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని దొనకొండ ఎస్సై టీ. త్యాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎస్ ఎస్ విజయ్ కుమార్. ఏఎస్ఐ. ప్రభు చారిటబుల్ డెవలప్మెంట్ సొసైటీ వారు. ఆదిమూలపు ప్రభుదాసు. సుధాకర్. జి. జాకబ్. ఐజక్ దయాన్. విజయ్ కుమార్. మోజేష్. మొదలగువారు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్లిన ఎస్సై శివప్రసాద్ కు ఘన సన్మానం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ,మే 1:**

స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై శివప్రసాద్ బదిలీపై బ్రహ్మంగారిమఠం వెళ్తున్న నేపథ్యంలో. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు, స్థానిక ప్రజలు, పోలీస్ సిబ్బంది ఆయన సేవలను గుర్తించి గురువారంఘనంగా సన్మానించారు. 9 నెలలుగా ఈ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి, న్యాయం కల్పించడంలో ముందుండిన ఎస్సై శివ ప్రసాద్ సేవలను ప్రతి ఒక్కరు ప్రశంసించారు. నేరాల నివారణలో, యువతను చట్టబద్ధ మార్గంలో నడిపించడంలో ఆయన పాత్ర విశేషమని పలువురు స్థానిక ప్రముఖులు కొనియాడారు

ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్టేట్ టెంపుల్ అయినటువంటి ఒంటిమిట్ట కోదండ రాముని బ్రహ్మోత్సవాలలో అలుపెరుగని కృషి చేశారని ఒంటిమిట్ట మండలంలో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి



ఎటువంటి అవాసమే ఆ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారని చెప్పారు.

ఈ సన్మాన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గుండ్రాతి మహేశ్వరయ్య, లక్ష్మీనారాయణ,షేక్ ముస్తఫా, గోపి, రవికుమార్, వ్యాపార సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎస్సై మాట్లాడుతూ, "ఈ ప్రాంత ప్రజల ఆదరణను మరిచిపోలేను. ఎప్పటికీ మిమ్మల్ని గుర్తుపెట్టుకుంటాను" అని భావోద్వేగంగా తెలిపారు.

# ప్రధానమంత్రి పర్యటన వివరాలు.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 1.**

**మ.2:55 గంటలకు గన్నవరానికి ప్రధాని మోదీ**
**మోదీకి స్వాగతం పలకనున్న మంత్రులు, కూటమి నేతలు**
**మధ్యాహ్నం 3:15కి సచివాలయం దగ్గరికి మోదీ**
**హెలీప్యాడ్ దగ్గర స్వాగతం పలకనున్న చంద్రబాబు, పవన్**
**మధ్యాహ్నం 3:30 గంటలకు సభాస్థలికి ప్రధాని మోదీ.**
**పలు ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపనలు చేయనున్న మోదీ.**
**సాయంత్రం 4:55 కి గన్నవరం వెళ్లనున్న మోదీ.**



# "మేడే" సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జూలకంటి



**జనసముద్రంన్యూస్,మే 1, మాచర్ల:**

కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మికులు అందరికీ మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల యొక్క హక్కులను సాకారం చేసిన రోజు "మేడే" అని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ కార్మికుల హక్కుల కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన యోధులను స్మరించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# నేడు పెడన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

**జనసముద్రం న్యూస్ పెడన మే 1**

కృష్ణాజిల్లాలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆఫీస్ తర్వాత ఏడు నియోజకవర్గాల్లో పార్టీ కార్యాలయం ఓపెన్ చేయాలని షర్మిలరెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ప్రతి ఒక్కరూ ఇన్చార్జిలో నియోజకవర్గ ఆఫీస్ ఓపెన్ చేయాలని నియోజకవర్గ ప్రజలకు ఉన్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పిసిసి అధ్యక్షురాలు ఆదేశాల మేరకు నియోజకవర్గం ఇంచార్జ్ సొంటి నాగరాజు ఈ రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జిల్లా నాయకులతో కాంగ్రెస్ పెడనలో నాయకులతో ప్రారంభిస్తున్నారని కాంగ్రెస్ అభిమానులు రాజశేఖర్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు



## కార్మికుల పక్షమే కూటమి లక్ష్యం ..!
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రం న్యూస్ మాచర్ల, మే1,

కార్మికుల పక్షమే కూటమి లక్ష్యం అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా అన్నీ రంగాల కార్మికులకు ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేసి, వారికి వెన్నుదండుగా నిలబడేలా కొత్త రకం పాలనకు శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. నాలా చట్టం రద్దు చేసి.., ఉచిత ఇసుక విధానానికి తీసుకురావడం ద్వారా భవన రంగ కార్మికులతో పాటు ఆధారిత రంగాల కార్మికులను సైతం ఆదుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతోందని స్పష్టం చేశారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు తీసుకొచ్చి అన్నీ ప్రాంతాల్లో పారిశ్రామిక తోడ్పటునిచ్చి.., పెద్దఎత్తున ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు

## జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు ఘనంగా మేడే వేడుకలు
### ముఖ్య అతిథులుగా జనసేన కార్యదర్శి గడ్డమణుగూ రవికుమార్






జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

జీలుగుమిల్లి మండల కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలతో ఘనంగా మేడే వేడుకలు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్.

కార్మికులకు ఎల్లప్పుడూ తోడుగా జనసేన పార్టీ ముందుంటుంది- గడ్డమనగు రవికుమార్.

గడ్డమనకు కాంప్లెక్స్ లో జనసేన జెండా ఎగరవేసిన జనసైనికులు. మేడే ని పురస్కరించుకొని భవన నిర్మాణ కార్మికుడు జనసేన కార్యకర్త మెడబలిమి రామకృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన జీలుగుమిల్లి జనసేన మండల కమిటీ.

పాల్గొన్న జీలుగుమిల్లి మండలం జనసేన పార్టీ ప్రెసిడెంట్ పసుపులేటి రాము జనసేన నాయకులు చిర్రి శ్రీనివాస్, పేరాబత్తుల దేవిడ్ రాజ్, జన సైనికులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ లో పాల్గొన్న పెడన ఎమ్మెల్యే కాగిత



(జనసముద్రం న్యూస్ పెడన మే 1)

కృత్తివెన్ను మండలం చిన్న పాండ్రాక, ఇంతేరు గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రూ.1000 పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకుందని, కానీ చంద్రబాబు గారు అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట మేరకు రూ.4000 పెన్షన్ ఇచ్చారని తెలిపారు. రు. 4 వేల రూపాయలు తీసుకుంటున్న అవ్వ -తాత ల కళ్ళల్లో ఆనందం కనబడుతోంది.. దివ్యాంగుల కుటుంబాల్లో ఆర్థిక భరోసా చూస్తున్నాం అని అన్నారు

కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాల అభివృద్ధి, బడుగు,బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం లంకిశెట్టి దంపతుల విరాళం



జనసముద్రం న్యూస్ పెడన మే.1

ఆడపిల్లలు దూర ప్రాంతం వెళ్లకుండా గూడూరు మండలం ఆకుమరు గ్రామంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రోత్సాహంతో అప్పర్ ప్రైమరీ స్కూలును హై స్కూల్ స్థాయికి పెంచడం ఎంతో అభినందనీయమని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు.

బుధవారం పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం లంకిశెట్టి బాలాజీ వనజ దంపతులు లక్ష రూపాయలు విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ మాజీ సర్పంచ్ గోపినాగబాబుకు గ్రామ పెద్దలకు మచిలీపట్నంలో అందజేశారు.

తమ పూర్వీకుల గ్రామమైన ఆకుమర్రు గ్రామంలో విద్యకు ప్రాధాన్యమిస్తూ పెడన శాసనసభ్యులు తీసుకున్న నిర్ణయం గ్రామంలో హర్షం వ్యక్తం అవుతుందని బాలాజీ అన్నారు. ఎమ్మెల్యేలు ఎంపీలు వారి నియోజకవర్గ ప్రజలు పరిధిలో ఎక్కడ అవసరం ఉందో అక్కడ గుర్తించి ప్రజల అవసరాలు తీర్చినప్పుడు ప్రజల గుండెల్లో వారి యొక్క స్థానం పదిలంగా ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు మేధావులుగా ఎదుగుతున్నారు అని చెప్పడానికి కృత్తివెన్ను మండలం నుండి ముత్యాల రాజు ఐఏఎస్ ఆఫీసర్ గా ఎదగడం ఉదాహరణని బాలాజీ అన్నారు.

ఆకుమరు గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన లంకిశెట్టి బాలాజీ కుటుంబ సభ్యులు నేడు గ్రామంలో పాఠశాల అభివృద్ధి కోసం లక్ష రూపాయల కేటాయించడం అభినందనీయమని మాజీ సర్పంచ్ గోపి నాగబాబు అన్నారు రాబోయే విద్యా సంవత్సరం నుండి హై స్కూల్ క్లాసులు ప్రారంభమవుతాయని తెలియజేశారు. ఆకుమర్రు గ్రామ అభివృద్ధికి పెడన శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ ఇస్తున్న సహకారం మరువలేనిది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆకుమర్రు గ్రామ మాజీ విఆర్వో లంకిశెట్టి సాయిబాబు, తాడేపల్లి రమేష్, మల్లంపల్లి వీర వెంకట రామాంజనేయులు బాబు, ఎస్బిఐ విశ్రాంత ఉద్యోగి లీలా ప్రసాద్ స్కూలు ప్రధానోపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో సమస్యలపై పోరాడుదాం



జనసముద్రం న్యూస్ దొనకొండ మే1,

దొనకొండ మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో, కుందుర్తి చిన్న నరసింహులు అధ్యక్షతన జరిగిన మేడే కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య దొనకొండ రైల్వే బస్టాండ్ సెంటర్లో మేడే జెండాను ఎగరవేయడం జరిగింది. మరియు పొదిలి రోడ్డు సీఐటీయూ జెండాను కర్ణ హనుమయ్య ఎగరవేయడం జరిగింది. సివిల్ సప్లై గోడం వద్ద సిఐటియు జెండాను సివిల్ సప్లై కార్మికుల అధ్యక్షుడు పగిడిపోగు ఆదం ఎగరవేయడం జరిగింది. తిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ

మే ఒకటి 1886న పాలకవర్గాల ధమలకాండలో చికాగో నగరాన ( అమెరికా) కార్మిక వర్గం రక్తం చిందించింది. ఉరికొయ్యలను సైతం లెక్క చేయక సాధించిన పోరాట ఫలితంగానే 8 గంటల పని ప్రపంచం ఆమోదించవలసి వచ్చింది. ఒకనాడు కరువుతో అల్లాడి లక్షలాదిమంది అమానుషంగా మరణించారు వ్యవసాయ రంగం విప్లవాత్మక మార్పులలో ప్రపంచానికి తిండి గింజలు అందించే శక్తి వచ్చింది కరువు కాటకాలు నుండి బయటపడ్డారు. కానీ పాలకలచెరువుల ఫలితముగా తిండి లేక అలమటించిన స్థితికి రావడం సిగ్గుచేటు.

చారిత్రాత్మక అంతర్జాతీయ కార్మిక పోరాట దినోత్సవం మేడే యావత్తు ప్రపంచం జరుపుకుంటున్నది. హే మార్కెట్ అమరుల త్యాగాలతో మే దినోత్సవం ఎనిమిది గంటల పని హక్కులు సాధించుకోవడంతోపాటు ఇటువంటి దోపిడీకి వ్యతిరేకంగా సాగే పోరాటంలో ప్రపంచ కార్మిక వర్గాన్ని ఏకతాట పైకి తెచ్చింది. ప్రపంచ కార్మికులారా ఏకం కండి అనే సమర నినాదాన్ని ఆచరణలో నిజం చేయటంలో మాత్రమే శక్తిని ప్రదర్శించింది.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కార్నకు వ్యతిరేకంగా గత నాలుగు సంవత్సరాలుగా పోరాటాలు కొనసాగుతున్నాయి. రైతాంగ పోరాటాలు. స్కీం వర్కర్ల పోరాటాలు. మన రాష్ట్రంలో అంగన్వాడీల 42 రోజుల సమ్మె పోరాటం. ఎన్ఎస్పి కార్మికుల సమ్మె పోరాటాలు గ్రామపంచాయతీ కార్మికులు ఉపాధి కార్మికుల పోరాట వంటిది రాబోయే కాలంలో కార్మిక కోడ్లకు వ్యతిరేకంగా వినింది ఘటన పని హక్కుకు కోసం పెద్ద ఎత్తున కార్మిక వర్గ పోరాటాలకు సిద్ధం కావాలనే స్ఫూర్తినిస్తున్నాయి. దోపిడి రహిత సమాజం కోసం మే డే స్ఫూర్తితో కార్మికులకం పోరాడాలని పిలుపునిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయితీ పారిశుధ్య కార్మికుల అధ్యక్షులు బాలకోటయ్య, కొండ ఏసుదాసు, ఇశ్రాయేలు, ఓర్పు, లోకయ్య, భవనిర్మాణ కార్మికులు మటుకు కొయ్య దావీదు, బోడయ్య, ఉదయ్ కుమార్, బాలరాజు, సంతోష్ కుమార్, ఎర్రగుంట్ల ప్రభాకర్, చిరుపల్లి పెద్దయ్య, ఆటో కార్మికులు మాలపు లంజి బాబు, ఇప్పర్ల వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## హితికా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అద్భుత అన్నదానం



ముక్కా వారి పల్లి, జనసముద్రం న్యూస్ ,మే ,01

ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కడప జిల్లా చెన్నూరు మండలం రామనపల్లె గ్రామపంచాయతీ ముండ్ల పల్లి వాస్తవ్యులు ఎన్.ఆర్.ఐ అమెరికా అమెరికా సాఫ్ట్వేర్ ఉద్యోగులు ముండ్ల .విశ్వనాథరెడ్డి ముండ్ల .దివ్య రెడ్డి, దంపతుల ముద్దుల కుమార్తె హితికా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హితికా రెడ్డి చెల్లెలు దివిజారెడ్డి అభిప్రాయం మేరకు హితికా రెడ్డి పుట్టినరోజు వేడుకలు అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం, జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు హితికా రెడ్డి, దివిజారెడ్డి ,అవ్వ తాతలు అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణం నివాసులు ప్రముఖ వ్యాపారవేత్త రైల్వే కోడూరు పట్టణం నడిబొడ్డున శ్రీ లక్ష్మీ మెడికల్స్ యజమానులు చల్లా .వెంకట్ రెడ్డి చల్లా .శాంతమ్మ దంపతులు, వెంకట్ రెడ్డి శాంతమ్మ దంపతుల కుమారుడు ఎన్నారై అమెరికా జల్సా జిల్లా నగరం నివాసులు చల్లా .దినేష్ రెడ్డి కుమార్తె చల్లా నాగ సాయి చరితా రెడ్డి పైన తెలిపిన వారందరూ హితికా రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు హితికా రెడ్డివారికీ ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు దీవెనలు అందిస్తూ మహోన్నత అన్నదానం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ హితికా రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో మరెన్నో జరుపుకోవాలని ఎంతోమంది ఆకలి తీర్చాలని ప్రత్యేకమైన ఆశీర్వాదాలు అందించిన వయోవృద్ధులు, దివ్యాంగులు ,బాలబాలికలు మరియు హితికా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ప్రత్యేక దీవెనల ద్వారా శుభాకాంక్షలు హితికా రెడ్డి వారికి తెలిపారు.

## మేడే కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్



జనసముద్రం న్యూస్ మే 2 హుజూర్నగర్ నియోజకవర్గం

ప్రచురణార్థం మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా, హుజూర్నగర్ పట్టణంలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఐ ఎన్ టి యు సి శ్రేణులు, పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ సంఘాల ఐ ఎన్ టి యు సి జండాలను, మిల్లు డ్రైవర్స్ యూనియన్, సివిల్ సప్లై, ఆటో యూనియన్, ఎస్ డబ్ల్యూ సి యూనియన్ ,బిల్డింగ్ వర్కర్స్యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, జెండాలను,ఆవిష్కరించిన, రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎరగాని నాగన్న గౌడ్, తదనంతరం జరిగిన పట్టణంలో ర్యాలీ ఆటో కార్మికులతో అన్ని యూనియన్ల కార్మికులతో జరిగినది, ర్యాలీ అనంతరం పొట్టి శ్రీరాములు సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో, పలువురు కాంగ్రెస్ నాయకులు ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొని ప్రసంగించినారు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు స్వాగత ఉపన్యాసం చేయగా, సభకు అధ్యక్ష వహించిన ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, కార్యక్రమ పర్యవేక్షకులుగా నియోజకవర్గం అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, మేళ్లచెరువు ముక్కంటి, రామరాజు యాదవ్,, కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన మాజీ సమితి అధ్యక్షులు శ్రీ సాముల శివారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మాజీ గ్రంథాలయ జిల్లా చైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డి, పీసీసీ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు, ఈడుపుగంటి సుబ్బారావు, గొట్టే వెంకట్రామయ్య, గల్లా వెంకటేశ్వర్లు, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, మేకల నాగేశ్వరరావు, అట్లూరి హరిబాబు,కుక్కడపుమహేష్గౌడ్,,లుప్రసంగించినారు, ఈ సందర్భంగా నాగన్న గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారి నేతృత్వంలో హుజూర్నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే మొదటి వరు సలో నిలిచిందని, పేదలకి బడుగు బలహీన వర్గాలకి ఉపయోగపడే అనేక కార్యక్రమాలు పేదలకు ఇండ్లు, సన్నబియ్యం ,వైద్య సదుపాయం, విద్యాసదుపాయం, వీటన్నిటి ద్వారా కార్మిక కుటుంబాలు ,బలపడుతున్నాయని, నాగన్న తెలిపినారు, కార్యక్రమంలో చప్పిడి సావిత్రి, ఎరగాని గురవయ్య మేకపోతుల వెంకయ్య, యరగాని భిక్షం ,చలిగంటి జానయ్య కందుల వెంకన్న,, మద్యం నాగేందర్ ,కేశరాజు గోపి ,భీమయ్య ,శాంతారాజ్యం, సీత ,పల్లె క్రాంతి ,జాన్ సైదా, చీమట్ల, సైదులు, నరసింహారావు ,వీరబాబు, ఏదుల నరసింహారావు, శాంతారాజ్యం, సీత, ముస్తఫా శ్రీనివాస్, ఎస్ రాజు, కత్తుల రవీందర్, ముసం సత్యనారాయణ , కోలమట్టయ్య,తోట లక్ష్మయ్య,, లక్ష్మల్ల నాగేశ్వరరావు, దిల్, బెంజిమెన్, తదితరులు పాల్గొన్నారు,

## అమరవీరుల ఆశయాన్ని ముందుకు తీసుకెళ్దాం : బత్తుల వెంకటేశ్వర్లు.




జనసముద్రం న్యూస్, బూర్గంపహాడ్, మే 1.

బూర్గంపాడు మండలంలో మే డే వేడుకలను సిపిఎం పార్టీ, సిఐటియు 20 కేంద్రాలలో జెండా ఆవిష్కరణలు జరుపుకోవడం జరిగింది. సారపాక సెంటర్లో ర్యాలీ ప్రదర్శనలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ కార్మికులు సాధించుకున్న 8 గంటల పనిని, హక్కుల్ని కేంద్రం బిజెపి ప్రభుత్వం 12 గంటలకు పెంచుతున్నారని,

39 కార్మిక లు చట్టాలను నాలుగు లేబర్ కోడ్ల్ గా మార్చి కార్మికులు హక్కుల్ని కాలరాస్తుందని అన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని నిరుపేద వ్యవసాయ కార్మికులకు లేకుండా

కుట్ర పన్నుతున్నారని హక్కుల్ని కాపాడుకునే విధంగా ఉపాధి కార్మికులతో పాటు కార్మికులందరూ

కలిసి పోరాటంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, అబిదా, భయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, పాండవుల రామనాథం, కనకం వెంకటేశ్వర్లు, గుంటుక కృష్ణ ,పాషా, హుస్సేన్ పి చందర్రావు ధర్మ ,మరియమ్మ, నాగమణి, మీనా,

నిమ్మల అప్పారావు, అంకుశం, శ్రీను, మల్లయ్య, అమాలి కార్మికుడు శ్రీను, రమణయ్య, బిక్కి, బిచ్చు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్



యాదాద్రిభువనగిరి జిల్లా

(మే.01)జనసముద్రం న్యూస్ భువనగిరి:

ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థిని ఎం.అక్షయ 583/600 మార్కులు పొంది జిల్లా మొదటి ర్యాంకు సాధించినందుకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం రోజున కలెక్టరేట్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేసి అభినందించారు.అనంతరం విజ్ఞాన్ స్కూల్ చైర్మన్ పగిడాల జలందర్ రెడ్డికి, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇదే స్ఫూర్తిని తీసుకొని ముందుకు వెళుతూ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని, విద్యార్థులకు,బాధ్యతతో కూడిన క్రమశిక్షణతో విద్యను అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎ.డి.ప్రశాంత్‌రెడ్డి, పాఠశాలయాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చికాగో అమరుల స్ఫూర్తితోకార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్స్ రద్దుకై పోరాడుదాం:బిల్లా కంటి సూర్యం

**- ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ ) జిల్లా ప్రధాన కార్యదర్శి**




**మహబూబాబాద్ జిల్లా ,జన సముద్రం న్యూస్ మే 1**

మహబూబాబాద్ జిల్లా 139 వ మే డే సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ ) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు బయ్యారం మండల కేంద్రంలో కార్మిక అమరవీరుల స్థూపాలపై జెండాలు ఎగురవేసి అమరులకు ఘనమైన నివాళులర్పించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి

**బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ**

కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను అమలు చేయాల్సిన మోడీ 50 కోట్ల మంది కార్మికులను కట్టు బానిసలుగా చేసే చట్టాలను తీసుకువచ్చారని అన్నారు 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలు కోడ్స్ గా చేసి మోడీ ప్రభుత్వం అధిపతిలు ఆదాని అంబానీలకు ప్రజా సంపదను కట్టబెట్టెందుకే కార్మికు వ్యతిరేక చట్టాలను తెచ్చి కార్మిక వర్గానికి మరణ శాసన విధించారని అన్నారు ,కార్మికవర్గం సాధించిన హక్కులను కాలరాశి కార్పోరేషత్తులకు అనుకూల చట్టాలతో కార్మిక వర్గం పై పని భారం పెంచేలా చూస్తున్నారని అన్నారు ,ఈ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా 12 గంటల పని దినాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వనికి వ్యతిరేకంగా మే 20న దేశ వ్యాపిత కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక శక్తిని మోడీ ప్రభుత్వానికి రుచి చూపించాలని కార్మిక హక్కులకై కార్మికవర్గం ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు దేశంలో మోడీ ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థను తీసుకువచ్చి వారి రక్తాన్ని పీల్చి పెట్టి చేస్తున్నారని కనీసం దేశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అమలు చేయకుండా అరకొర జీతాలతో కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులు వెంటనే పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు

హమాలీ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో కార్మికులకు సంక్షేమ డిమాండ్ చేశారు

ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ లౌకిక విలువలను ఆతరేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

8 గంటల పది దినానికై ఉద్యమించాలని పిలుపునిచ్చారు అలానే ఈ కార్యక్రమం దేశించి సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు

కామ్రేడ్ జగ్గన మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలను నివసిస్తూ ఢిల్లీ నగరంలో రైతాంగం చేసిన ఉద్యమానికి నరేంద్ర మోడీ తలవ%శీ%ఛీ ఆ చట్టాన్ని వెనక్కి తీసుకున్న చరిత్ర మనకు ఉందని కానీ ఈరోజు కార్మికుడు తన హక్కులను ప్రశ్నిస్తే కార్మికులను నిర్బంధిస్తున్నారని అన్నారు

కేంద్ర సర్కార్ ఫాసిస్ట్ పాలన ఎమర్జెన్సీని మరిపిస్తుందని అన్నారు కార్మిక వర్గం సాధించుకున్న చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య జిల్లా నాయకులు పూజల లచ్చయ్య మండల నాయకులు గుర్రం పూర్ణ ,ధనంజయ జల్లి వెంకన్న ,నాగయ్య జానీ , రవి, తాటి సురేష్ సోమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మే డే కార్మికుల పోరాట స్ఫూర్తి కి చిహ్నాం - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు భట్టుపల్లి అనురాధ





**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.01) జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణంలో ఘనంగా అతర్జాతీయ మేడే దినోత్సవం నిర్వహించడం జరిగింది.

సింగన్నగూడెం,హౌసింగ్ బోర్డు కాలనీ,హన్మాన్ వాడపట్టణంలోని సిపిఎం జెండాలను ఎగరవేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ మే డే కార్మికుల పోరాట పూర్తికి చిహ్నాం అని అన్నారు.అమెరికాలోని 1886లోఅమెరికాలో చికాగో నగరం హే మార్కెట్ లో 8 గంటల పని కోసం ఆందోళన చేస్తున్న సమయంలోపెట్టుబడిదారుల పక్షమైన పోలీసులు కార్మికులపై కాల్పులు జరిపి అనేకమంది ప్రాణాలు త్యాగాలు చేసి 8 గంటల పని దినాన్ని సాధించుకున్నారని తెలియజేశారు.ఆనాటి మేడే స్ఫూర్తికి విరుద్ధంగా నేడు మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను గా మార్చిందని 8 గంటల పని స్థానంలో 12 గంటల పనిని ప్రవేశపెట్టిందని, మోదీ విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.భువనగిరి పట్టణంలో సింగన్నగూడెం హౌసింగ్ బోర్డ్ ఎల్బీనగర్,తారకరామనగర్,అర్బన్ కాలనీ, హనుమాన్ వాడలో జెండాలు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలోపట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య,కల్లూరి నాగమణి,కమిటీ సభ్యులు చింతల శివ,కొత్త లలి,తచింతల సత్యనారాయణ,మద్ది నరసింహ,బేర సంజీవ,లింగమూర్,కోటగిరి,బ్రహ్మబట్టి పెల్లి నవీన్, అంజయ్,యకొత్త లక్ష్మయ్,నవనీత తదితరులు పాల్గొన్నారు.

# చెమట చుక్కల విలువలు తెలిసిన రోజు - శ్రామికులు ఐక్యతతో పోరాట పటిమను చాటిన రోజు - గాంధారి అశోక్ సిఐటియు అధ్యక్షుడు పోచారం మున్సిపాలిటీ

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.01) జనసముద్రం న్యూస్**





పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో మేడే సందర్భంగా మేడ్చల్ జిల్లా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతల యాదయ్య ఘట్కేసర్ మండలం కార్యదర్శి ఎన్.సబిత ఆదేశాలకు అనుగుణంగా గాంధారి అశోక్ సిఐటియు అధ్యక్షులు పోచారం మున్సిపాలిటీ శానిటైజర్ సూపర్వైజర్ పోచారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎన్టిపిసి చౌరస్తా నుండి అన్నోజిగూడ ఫ్లైఓవర్ వరకు పోచారం మున్సిపాలిటీకి చెందిన కార్మికులు భారీ ర్యాలీతో ఆటపాటలతో హుషారుగా వెళ్లారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోచారం మున్సిపాలిటీకమిషనర్వీరారెడ్డి,పోచారంమున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,వైస్ చైర్మన్ రెడ్యానాయక్,మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా కార్మిక లోకానికి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని అన్ని రంగాలలో కార్మికులకు సముచిత గౌరవం లభించాలని ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో శ్రామికులను గుర్తించి సంక్షేమ ఫలాలు అందించాలని అన్నారు.

అంతర్జాతీయ మేడే కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ మేనేజర్ అశోక్,ఆర్ ఐ నాయకులు నల్లవెల్లి శేఖర్,కొంతం ఎం రెడ్డి,జితేందర్ నాయక్, బాలగొని శ్రీధర్ గౌడ్,లక్ష్మణ్ యాదవ్, జి.నాగమణి,సాయి తేజ,హరితహారం సూపర్వైజర్ శ్రీనివాస్,పోచారం మున్సిపాలిటీ సూపర్వైజర్ మోహన్,వినోద్రెడ్డి,సాయిగౌడ్,అక్షయ్,సుభాష్,నర్సి ంగరావు,సదానంద్,శ్రీకాంత్ రెడ్డి,చంద్రమౌళి,జి అశోక్,దేవేందర్,మహేష్,పిప్రవీణ్,చంద్రశేఖర్,బిక్షప తి,మహిళా కార్మికురాలు,పారిశుద్ధ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తమ్మిశెట్టిరాములు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ మే 2**

హుజూర్నగర్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు టౌన్ అధ్యక్షుడు తమ్మిశెట్టి రాములు ఆధ్వర్యంలో ర్యాలీ జెండా ఆవిష్కరణ చేసిన సందర్భంలో టౌన్ అధ్యక్షులు తమ్మిశెట్టి రాములు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జెండా ఆవిష్కరణ ఊరేగింపు నిర్వహించినారు తమ్మిశెట్టి రాములు మాట్లాడుతూ మే డే ప్రపంచ దినోత్సవం సందర్భంగా హుజూర్నగర్ పట్టణంలో టీఎన్టీయూసీ నాయకులు పాల్గొని స్వాగతం సభ అధ్యక్షత వహించిన టి టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి కొమ్మ గాని వెంకటేశ్వర్లు మండల పార్టీ అధ్యక్షులు భాను నాగేశ్వర్ నాయక్ నల్లగొండ పార్లమెంటు నాయకులు పోల గాని సురేష్ గౌడ్ గోవిందు బ్రహ్మయ్య తిరుమలగిరి తిరుమలి యాదవ్ కోటమ్మ స్వరూప సామ్రాజ్యం జక్కుల కిరణ్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు




# సిపిఐ ఆధ్వర్యంలో మే డే వేడుకలు.




**జనసముద్రం న్యూస్,పినపాక, మే 1.**

పినపాక మండల పరిధిలోని జానంపేట గ్రామంలో ఏఐటీయూసి భవనం ముందు మే డేను పురస్కరించుకొని సీపీఐ మండల కార్యదర్శి పద్మనాభ రాజు,ఏఐటీయూసి మండల కార్యదర్శి తోగటి కుమార్ జెండాను ఎగుర వేయగా బస్టాండ్లో హమాలీ,ఆటో యూనియన్, భవన నిర్మాణ కార్మిక యూనియన్ల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు.కార్మికులు , కర్షకులు ఐక్యంగా ఉంటే తమ హక్కులను సాధించవచ్చున్నారు.అలాగే కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి తోగటి కుమార్ ,సిపిఐ మండల కార్యదర్శి పద్మనాభ రాజు ,సిపిఐ జాయింట్ సెక్రెటరీ గడ్డం వెంకటాచారి,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పత్తిపాటి నాగేశ్వరావు ,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గడ్డం మనోహర చారి ,హమాలి అధ్యక్షుడు బయ్యారం భక్తుల అన్విరెడ్డి ,అమాలి అధ్యక్షుడు జానంపేట పోలేబోయిన సాంబశివరావు ,జంపయ్య నరసయ్య ,కోటి ,బిల్లా ముతేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా వేలేఖరి తల్లీ కూన సరోజన పార్థివదేహానికి చిలువేరు సమ్మి గౌడ్ నివాళులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే1**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కూన శ్రీను, సతీష్ ల మాతృమూర్తి సరోజన మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఘన నివాళు లర్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారిని ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు.

ఈకార్యక్రమంలోకొండేటికళాధర్,ఎసల్ల సత్యనారాయణ, మోరపాక జగన్, చంద్రగిరి వంశీకృష్ణ, గాజుల రవి, కమటం స్వామి కొంతం రవి తదితరులు ఉన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు సన్మానం



**జనసముద్రం న్యూస్ జైపూర్ మే 1:**

2024,25 విద్యా సంవత్సరం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో జైపూర్ జడ్పీ హైస్కూల్లో చదువుతున్న ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం జైపూర్ విద్యార్థినిలు వరుసగా స్కూల్ మొదటి రెండవ టాపర్లుగా స్థానాలు కైవసం చేసుకున్న సముద్రాల నక్షత్ర,అక్కల దేవిక లను ఘనంగా సన్మానించారు నక్షేత్ర 600కుగాను 523 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచిందని అదేవిధంగా దేవిక 495మార్కులు సాధించి పాఠశాల రెండవ టావర్ గా నిలిచింది. ఈ సందర్భంగా ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసినటువంటి సన్మాన కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో సత్యనారాయణ ఎంపీ ఓ శ్రీపతి బాపూరావు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సునీత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుధాలక్ష్మి విద్యార్థినిల తల్లిదండ్రులు తదితర స్థానిక నాయకులు విద్యార్థినిలను అభినందించి ఘనంగా సన్మానించారు.

**సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ మాట్లాడుతూ**

తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత విద్య లభిస్తుందని హాస్టల్లో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలని కలి పిస్తుందని తెలిపారు. విద్యార్థులకు పోషకమైన ఆహారంతో పాటు నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు.

# 139వ ఘనంగా మేడే జెండా పండుగ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 1**

మహబూబాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డు బేతోలు గ్రామంలో ఈరోజు మే 1న సిఐటియు నాయకులు షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో 139వ మేడే కార్యక్రమంలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా షేక్ యూసుఫ్ సిఐటియు జెండాను ఎగరేసి కష్టాన్ని నమ్ముకొని పనిచేవసే ప్రతి ఒక్కరికి మేడే శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ముఖ్యఅతిథి సిపిఎం వార్డు ఇన్చార్జి ఎండి రజాక్

ఈ కార్యక్రమంలో. షేక్ మైనోద్దీన్. షేక్ ఖాదర్ బాబా. గద్దపాటి సంతోష్. ఏనుగంటి రామన్న. ఏడబోయిన శీను. ఏర్పుల రాజు. గంగుల శ్రీను. ఏనుగంటి వెంకన్న.



షేక్ యాకుబ్ పాషా. రాసాల నరేష్. షేక్ ఇమ్రాన్. ఏర్పుల ఉసేన్. పాల్వాయి యాదగిరి. పూసపాటి నరేష్. శేషం వేణు. షేక్ పాషా. గందదరి వీరన్న. షేక్ తురాయిబెల్లి. షేక్ ఫక్రుద్దీన్. పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన పంటల పరిశీలన

**జనసముద్రం న్యూస్ భీమారం మే 1:**

భీమారం మండలంలో బుధవారం కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన మామిడి, వరి పంటలను హార్టికల్చర్ ఆఫీసర్ కళ్యాణి, భీమారం మండల వ్యవసాయ అధికారి సుధాకర్ దాంపూర్, రెడ్డిపల్లి, వెల్లపల్లి, బూరుగుపల్లి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు, హార్టికల్చర్ ఆఫీసర్ కళ్యాణి ణి మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల మామిడి పంట దెబ్బతిన్నని జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉన్నత అధికారులకు నివేదిక అందజేయనున్నట్టు తెలిపారు, వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ అకాల వర్షాలు వల్ల జరిగిన వరి పంట నష్టాన్ని అంచనా వేసి జిల్లా ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు తెలిపారు





## కూనూరు, కేసారం, పెంచికల్ పహాడ్ గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సమావేశం ర్యాలీ

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**
భువనగిరి మండలంలోని కూనురు, కేసారం, పెంచికల్ పహాడ్ గ్రామాల్లో ఏఐసీసీ, పీసీసీ, డిసిసి పిలుపు మేరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యా రెడ్డి గార్ల ఆదేశాల మేరకు భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి క్రిష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ యోధులపై, ప్రపంచంలోనే అతిపెద్ద భారత రాజ్యాంగం పై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేఖ విధానాలను, మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను విస్మరించి





వారి చరిత్రను తుడిచేయాలని వ్యవహరిస్తున్నారని, రాజ్యాంగ రక్షణకు, మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరం పనిచేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్, మండల ప్రధాన కార్యదర్శి కోట మహేందర్, NSUI జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, కాశపాక దామోదర్, సిలువేరు నర్సింగ రావు, పిట్టల వెంకటేష్, గోపి సుధాకర్, చిన్నం వెంకటేష్, నరేష్ రెడ్డి, జమ్మూల కుమార్, ధనుష్, శ్యామ్, జమదగ్ని, నర్సింహ, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## మే డే కార్మిక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి :-మే డే కార్మిక దినోత్సవం వర్ధిల్లాలి





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.01) జనసముద్రం న్యూస్**
పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో కార్మిక దినోత్సవ సందర్భంగా అన్నోజిగూడలోని ఎస్టీ కమిటీ హాల్ ఆవరణంలో కార్మికుల జెండాను ఎగరవేసిన గాంధారి అశోక్ మరియు కార్మికులు చెమట చుక్కల విలువలు తెలిపిన రోజు.శ్రామికుల ఐక్యతతోపోరాటంకునిదర్శనమైనరోజు.అలుపెరుగని పోరాటం చేసి శ్రామికులు రక్తం చిందించిన రోజు. శ్రామికులశ్రమకు గౌరవం పొందినరోజు.శ్రామికుల కష్టానికి ఫలితం దక్కిన రోజు. బానిసత్వానికి విముక్తికలిగించినరోజు.శ్రామికులను మనుషులుగా గుర్తించిన రోజు.అందరి ఇళ్లల్లో పండుగ రోజు.
కులం,మతంచూడనివారేశ్రామికులుశ్రామికులందరిది ఒకే కులం అది "శ్రమే" కులం.ప్రజలందరికి వారధి శ్రామికుడు,దేశానికి సేవ చేసే సైనికుడు సైతం శ్రామికుడె కార్మికులకు 12 గంటల పని నుండి విముక్తి కల్పించి 8 గంటలే పని చేయాలని భారతదేశంలో కార్మిక హక్కులను చట్టబద్ధం చేసి,కార్మికుల హక్కులకై పోరాడిన కార్మిక సంస్కర్త మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్.కార్మిక దినోత్సవం వర్ధిల్లాలి.ప్రపంచ శ్రమజీవుల ఐక్యత మే–డే వర్ధిల్లాలి.శ్రమను దైవముగా భావించే కార్మికులందరికీ మే–డే శుభాకాంక్షలు.
ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్,కౌన్సిలర్సింగిరెడ్డి సాయిరెడ్డి,పోచారం ఉప సర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి,మున్సిపల్ సూపర్వైజర్స్ అశోక్,మోహన్,సదానంద్, వినోద్ రెడ్డి,సాయికిరణ్, నర్సింగ్‌రావు,శ్రీకాంత్‌రెడ్డి, సుభాష్,అక్షయ్,పి.వినోద్ రెడ్డి,మహిళలు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను ఆవిష్కరించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**
ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా భువనగిరి పురపాలక సంఘం డంపింగ్ యార్డ్ వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి గౌరవ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు ఐ ఎన్ టి యు సి జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం ఈరోజు ఇంత ఘనంగా జరుపుకుంటున్నామంటే దీని వెనుక ఎంతోమంది కార్మికుల చెమట కష్టం ప్రాణ త్యాగాలు ఉన్నాయని అన్నారు ముఖ్యంగా కార్మికుల సంక్షేమం కోసం భారత రాజ్యాంగంలో అనేక చట్టాలను చేసిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి దక్కుతుందన్నారు కార్మికులకు ప్రయోజనం చేకూర్చేలా అంబేద్కర్ కృషితో కార్మికుడు చేసే పనికి పని గంటల విధానం ఎనిమిది గంటలకు కుదించడం జరిగింది, లింగ బేధం లేకుండా అందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం, కార్మికులకు పరిహార చట్టం, కార్మికులకు రక్షణ చట్టం, స్త్రీలకు ప్రసూతి ప్రయోజనాల చట్టం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో చట్టాలు కార్మికులకు జీవితలలో వెలుగులు నింపే చట్టాలను తీసుకురావడం జరిగింది మరియు



ముఖ్యంగా భువనగిరి పురపాలక సంఘం లో గతంలో మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా ఇచ్చే జీతాలు జనరల్ ఫండ్ లేకపోవడం వల్ల కార్మికులకు సరైన సమయంలో జీతాలు చెల్లించక పోవడంతో కార్మికులు ఒక పూట తింటూ మరో పూట పస్తున్న అంటూ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఆనాటి ప్రతిపక్ష నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి దృష్టికి పారిశుద్ధ్య కార్మికుల జీతాలు మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి జీతాలు చెల్లించడంతో సరైన సమయంలో కార్మికులకు జీతాలు అందడం లేక అనేక ఇబ్బందులు కార్మికులు ఎదుర్కొంటున్నారని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు దృష్టికి తీసుకు వెళ్ళగానే 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించే విధంగా ప్రత్యేక జీవో తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారికి దక్కుతుందని అన్నారు భువనగిరి పురపాలక సంఘం కార్మికులు చేసిన పోరాటమే నేడు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ట్రెజరీ ద్వారా జీతాలు అందించిన ఘనత మన కార్మికులకు దక్కుతుందని అన్నారు స్థానికంగా మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులకు డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సరైన జీతాలు ఇవ్వకపోవడం ఏరియల్ పిఎఫ్ మరియు పారిశుద్ధ కార్మికులకు ప్రతి ఆరు నెలలకు అందించే సబ్బులు దుస్తులు నూనెలు సరైన సమయం కు రావడం లేదని మా దృష్టికి కార్మికులు తీసుకోవడం జరిగింది ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారితో చర్చించి కార్మికులకు నిర్వహించే పనికి సరైన జీతం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని కొన్ని సమస్యలు కమిషనర్ గారు దృష్టికి తీసుకెల్లి వెంటనే పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కైరంకొండ వెంకటేష్, వడిచెర్ల కృష్ణ యాదవ్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజు పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకురి ప్రకాష్ మున్సిపల్ జవాన్లు గాయపాక రమేష్ గంగారం నర్సింగరావు కాకునూరి రాములు బర్రె శ్రీధర్ నర్సింగ్ కార్మికులు శివ వీరయ్య నరేందర్, కుమార్, ఉమేష్,శివ,రాజేష్,మల్లికార్జున్, శ్రవణ్, సురేష్, నర్సింహా,సుధాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది

## చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల కోసం ఉద్యమించాలి

- ప్రభుత్వాలు,కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్బంగా ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి
-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.01)జనసముద్రం న్యూస్**
ఉప్పల్ డిపో వద్ద ఏఐటీయూసి అనుబంధ రంగం ఆర్టీసీ ( ఎంప్లాయిస్ యూనియన్) ఆధ్వర్యంలో 139వ ప్రపంచ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు.అనంతరం ఎంప్లాయిస్ యూనియన్ అరుణపతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ 1886 లో అమెరికా, చికాగో లోని "హే" మార్కెట్ లో కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు చేసి మరణించిన వారికి గుర్తుగా మే1 న ప్రపంచ కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు విశ్వమంతా ముందుకు నడిపించేవాడు కార్మికుడు.తన చెమట చుక్కలను,రక్త మాంసాలను,కరిగించి పనిచేస్తేనే ప్రపంచం ముందుకు కదులుతుంది.వారికి శ్రమకు తగ్గ గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగ కార్మిక



దినోత్సవం.మే డే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుంది.కానీ నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు.
శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు.పోరాటాలు చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని పెంచే కుట్ర చేస్తున్నారు.
కార్పొరేట్,పెట్టుబడిదారులు ధనార్జనే ధ్యేయంగా అధిక గంటల పని భారాన్ని మోపుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చారు.ప్రభుత్వంలో విలీనం చేస్తామని, పే స్కేల్ ఇస్తామని,అనేక హామీలు ఇచ్చి ఇంతవరకు ఒక్క హామీ కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నది.
స్థానికంగా ఉన్నటువంటి ఉప్పల్ డిపో,చెంగిచెర్ల డిపోలో పని చేస్తున్నకార్మికులుఅనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ఆర్టీసీ సంఘాలు లేకపోవడంతో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.కార్మికుల సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో అధికారులు లేరు,ఎటువంటి సమయపాలన లేకుండా,ఎక్కువ కిలోమీటర్లు తిప్పుతూ కార్మికుల భద్రతను పట్టించుకోవడం లేదు.సరైన మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.
ప్రశ్నించే వారిని ఇబ్బందులు గురిచేస్తున్నారు.కావున అధికారులు కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలి.లేని యెడల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు,మహిళా సమాఖ్య మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె.లక్ష్మి,ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ.అన్వర్,ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సెక్రటరీ బి.ధనుంజయ్,ఉప్పల్ డిపో కార్యదర్శి సిహెచ్ కృష్ణ,సహాయకార్యదర్శి బాలకృష్ణ,సంయుక్త కార్యదర్శులు గోవర్ధన్,వీజె రెడ్డి,ప్రచార కార్యదర్శులు,నరసింహ,పిఎస్ రెడ్డి,బాలయ్య,కోశాధికారి శ్రీనివాస్,ఏఐటీయూసి జిల్లా డిప్యూటీ సెక్రటరీ రమేష్,మండల కార్యదర్శి మహేశ్వరీ, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బాత రాజు,సిపిఐ నాయకులుబొందయ్య,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ ను ప్రారంభించిన గ్రంధాలయ చైర్మన్ అవెజ్ చిస్తి

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో జగదేవ్ పూర్ చౌరస్తా,ఆర్కే హాస్పిటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ ను గురువారం రోజున ప్రారంభించిన యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అవెజ్ చిస్తి. అనంతరం చర్మ వ్యాధి నిపుణులు డా.శ్రీనాథ్ మరియు హాస్పటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.
వారితోపాటు మత గురువు అక్బర్ మౌలానా, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ అతహర్, డాక్టర్ రాజ్ కుమార్



డాక్టర్ సుమంత్ డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.01) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీబీనగర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కాసుల సత్యనారాయణ గౌడ్,టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి మన్నె సంజీవరావు,లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జొన్నవాడ భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మోటే వీరేశం,ఉపాధ్యక్షులు డి.రామస్వామి, కోశాధికారిముగ్దంపల్లి బాలయ్య,జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మాజీ ప్రధాని ఇంద్రా గాంధీ విగ్రహా ప్రతిష్టకు శంకుస్థాపన చేసిన: ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ జిల్లా ,బయ్యారం మండలం జనసముద్రం న్యూస్,మే 1**
మహబూబబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట–గంధంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గంధంపల్లి నుండి సీతంపేట వెళ్లే ప్రధాన రహదారిలో భారత దేశ మొట్ట మొదటి మహిళ మాజీ ప్రధాని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి "ఇంద్రా గాంధీ" విగ్రహా ప్రతిష్టకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరా గాంధీ మహిళా సాధికారితకోసం ఎంతగానో కృషి చేశారని,



ఆమె పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ఇంద్రమ్మ రాజ్యం రావాలని ఎంతోమంది కార్యకర్తలు కష్టపడి పని చేశారు. ప్రతి గ్రామంలో ఇందిరా గాంధీ విగ్రహాన్ని నిర్మించుకొని స్మరించుకోవాలని కోరారు. కొత్తపేట–గంధంపల్లలో ఇందిరా గాంధీ విగ్రహా ప్రతిష్టకు నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ని, స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల నాయకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు రాము నాయక్, గ్రామ అధ్యక్షులు కారుబోతుల రాంమ్మూర్తి, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, దానసరి భద్రయ్య, పేరెల్లి నరసయ్య, దేశిని నాగేష్, గట్టు శ్రీను, ఈసం రాంమ్మూర్తి, , పెనుగొండ పుల్లయ్య, మొండితోక యాకుబ్, కొల్లిపాక రవి, గంగావత్ రాంకి, పసుపులేటి సతీష్, భూక్య బాలకృష్ణ, కొండ సంతోష్, బుర్ర దుర్గారావు, మాచర్ల సుక్కయ్య, , కృష్ణ, పున్నం రామయ్య, భూక్య శీను,దారం రఘుపతి ,బుల్లోడు సైదులు, గుర్రం అన్నపూర్ణ,మొలక వీరయ్య, జావాజీ గురువయ్య, ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో సత్తా చాటిన అవుషాపుర్ విద్యార్థులు విద్యార్థులను అభినందించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.01)జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపల్ అవుషాపూర్ గ్రామంలో గల మెరిట్ హై స్కూల్ లో చదువుతున్నటువంటి బాలా చారి తండ్రి వీరాచారి,585 డి దీక్షిత తండ్రి డి సంతోష్,577 సిహెచ్ సాత్విక తండ్రి సిహెచ్ సాయిలు 541 విద్యార్థులను మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలో మొదటి ర్యాంకు సాధించిన బాలచారి తండ్రి ఇటీవల యాక్సిడెంట్ మరణించారు.పేద కుటుంబాము అయినందున పై చదువుల కొరకు వై యస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో పూర్తిగా సహాయం అందిస్తామని తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు ద్వారానే జీవితంలో నిజమైన విజయాలు సాధించవచ్చని నేటి విద్యార్థులు,ముఖ్యంగా బాలికలు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.వారికి తగిన ప్రోత్సాహం అందితే,సమాజంలో తమకంటూ పేరు నిలిపే స్థాయికి చేరుతారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి,నాయకులు సాయిలు,వెంకటేష్,మహేష్ సంతోష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో ఘనంగా జరిగిన మేడే వేడుకలు

**జనసముద్రంన్యూస్, మే 1, కారంపూడి :**
అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలను పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణ శివారులోని శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారంలో గురువారం అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ముందుగా మేడే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్యం వారు మాట్లాడుతూ ఎంతోమంది మహానీయులు రక్తాన్ని చిందించిన త్యాగఫలమే నేడు మేడే జరుపుకుంటున్నామని వారు అన్నారు. మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో ఉన్న కొంతమంది రక్త తర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికి కొత్త వెలుగును అందించారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్యం



ఆధిపతులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram